
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక




సంపుటి : 1  సంచిక : 289  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 3 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 289 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 3 September 2024 PAGES : 8 PRICE : 5/-

## ఏడు వ్యవసాయ పథకాలకు గ్రీన్ సిగ్నల్

- ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్..!
- రూ.2,817 కోట్ల డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ పథకం, క్రాప్ సైన్స్ కోసం రూ.3,979 కోట్లు కేటాయింపు
- వ్యవసాయ విద్య, నిర్వహణను బలోపేతం చేసేందుకు రూ.2,291 కోట్ల విలువైన కార్యక్రమానికి ఆమోదం
- ఈ పథకాలకు కేంద్రం దాదాపు రూ.14వేలు కోట్లు ఖర్చు



## బీజేపీ జాతీయ సభ్యత్వ నమోదును ప్రారంభించిన మోదీ

- బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ మాత్రమే కాకుండా అత్యంత ప్రజాస్వామిక పార్టీ
- ఏ పార్టీ కూడా బీజేపీలా ఇంత పారదర్శకంగా, నిజాయితీతో సభ్యత్వ నమోదు చేసింది లేదు.
- దేశ ప్రధాన సేవకుడిగా మోదీ బీజే షెడ్యూల్‌లో కూడా ఇక్కడకు వచ్చేశారు.





### 11.5 లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తినా

## అమరావతి చెక్కుచెదరలేదు

- వైసీపీ నేతల మాటలు పట్టించుకోనవసరంలేదన్న నిమ్మల
- అమరావతిపై విషం చిమ్మడం వారికి మొదటి నుంచీ అలవాటేనని వెల్లడి
- బ్యారేజి వద్దకు బోట్లు కొట్టుకురావడం వెనుక వైసీపీ కుట్ర ఉందని వ్యాఖ్యలు
- వైసీపీ నేతలు అంతటి ఘనులేనని విమర్శలు

**విజయవాడ**

విజయవాడ వరదల నేపథ్యంలో... ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించారు. వైసీపీ నేతలు ఏవేవో విమర్శలు చేస్తుంటారని, వాటిని తాము పట్టించుకోబోమని నిమ్మల స్పష్టం చేశారు. ప్రస్తుతం తమ దృష్టంతా వరద బాధితులను ఆదుకోవడంపైనే ఉందని తెలిపారు. అమరావతి ముంపు ప్రాంతం అనే ముద్ర - మిగతా3లో

# అందరికీ సాయం

- ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- అధికారులు మొద్దునిద్ర వీడాలి?
- వరద బాధితులకు సహాయం అందించాలి
- విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం విస్తృత పర్యటన
- ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పని చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే మొదటి ప్రాధాన్యత



**అమరావతి**

అధికారులు మొద్దు నిద్ర వీడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటించారు. సహాయక చర్యల్లో కొందరు అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న అలసత్వం వదిలించుకోకుంటే సహించేది లేదంటూ హెచ్చరించారు. సహాయక చర్యల విషయంలో ఇప్పటికీ కొందరు అధికారులు నిర్లక్ష్యం వీడలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల పనితీరు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా నడుచుకోవాలన్నారు. స్వయంగా తానే రంగంలోకి దిగినా మొద్దునిద్ర వీడకపోతే ఎలా అంటూ క్లాస్ పీకారు. అనుకున్న స్థాయిలో ఆహారం తెప్పించగలిగినా పంపిణీ విషయంలో జాప్యంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. బుడమేరు ముంపు ప్రాంతాల్లో డ్యూటీలో ఉన్న కొందరు ఉన్నతాధికారుల కారణంగా ఆహారం పంపిణీలో జాప్యం జరిగిందని ఓ మంత్రి సీఎం దష్టికి తీసుకొచ్చారు. నాడు జగన్ భక్త అధికారులుగా ముద్రపడి, వైకాపాతో అంటకాగిన కొందరు అధికారులు డ్యూటీలో ఉన్న చోట ఈ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. పంపిణీ సక్రమంగా, వేగంగా జరగకుండా ఉద్దేశపూర్వకంగానే ఆ అధికారులు వ్యవహరిస్తున్న - మిగతా3లో

### ఇవి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల

# వచ్చిన వరదలు

- విజయవాడ సింగ్ నగర్ లో పర్యటించిన జగన్
- వరద బాధితులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వెల్లడి
- ప్రభుత్వం నుంచి పైసా సాయం అందలేదని విమర్శలు
- వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ
- పీకల్లోతు నీళ్లుంటే ఎవరైనా ఎలా ఇస్తారు?
- సింగ్ నగర్‌లో వరద బాధితులకు పరామర్శ
- సాయం అందలేదా? అంటూ వాకబు చేసిన వైసీపీ అధినేత
- మెడ వరకు నీళ్లున్నప్పటికీ, కొంతమందికి ఇచ్చారని వెల్లడించిన ఓ యువతి



**విజయవాడ**

విజయవాడ కృష్ణలంక ఏరియాలో రిటైనింగ్ వాల్ దగ్గర కష్ణా నది ప్రవాహాన్ని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఆయన సీఎంగా ఉన్న సమయంలో కట్టించిన రిటైనింగ్ వాల్ వల్లే తమ ప్రాణాలు నిలిచాయని కష్ణలంక వాసులు వైయస్ - మిగతా3లో



### వైయస్ఆర్‌ను గుర్తు చేసుకుని..

## వైయస్ జగన్ భావోద్వేగం

**పులివెందుల**

మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిన.. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. జిల్లా పర్యటనలో ఉన్న ఆయన ఈ ఉదయం ఇడుపుల పాయకు వెళ్లి వైయస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల సమర్పించారు.

### అతిగా వ్యవహరిస్తున్న

# ఐఏఎస్, ఐపీఎస్

- అపఖ్యాతి మూట కట్టుకుంటున్నఅధికారులు
- తమకు నచ్చిన అధికారులను, తాము మెచ్చిన ఉద్యోగులను నియమించుకోవడం సర్వసాధారణం
- అయితే అది ఇటీవల మరింత విస్తృతం అయ్యింది
- నచ్చని అధికారులను సాధారణ పరిపాలన శాఖకు సరెండర్ చేయడం, డిజిపి ఆఫీస్ కి రిపోర్టు చేయమనడం వంటివి చోటు చేసుకుంటున్నాయి.




**విజయవాడ**

ప్రభుత్వాలు మారిన ప్రతిసారి అధికారులు మారడం కామన్. తమకు నచ్చిన అధికారులను, తాము మెచ్చిన ఉద్యోగులను నియమించుకోవడం సర్వసాధారణం. అయితే అది ఇటీవల మరింత విస్తృతం అయ్యింది. నచ్చని అధికారులను సాధారణ పరిపాలన శాఖకు సరెండర్ చేయడం, డిజిపి ఆఫీస్ కి రిపోర్టు చేయమనడం వంటివి చోటు చేసుకుంటున్నాయి. గతంలో ప్రభుత్వాలు మారినప్పుడు గిట్టని అధికారులను అప్రధాన్య పోస్టుల్లో నియమించేవారు. చూసి చూడనట్టుగా విడిచి పెట్టేవారు. కానీ ఇప్పుడు అలా కాదు. - మిగతా3లో

## విజయవాడలో వరద బాధితులకు డ్రోన్ ద్వారా ఆహారం

- విజయవాడలో ఉప్పొంగిన బుడమేరు
- సింగ్ నగర్, తదితర ప్రాంతాలు నీట మునక
- రెండ్రోజులు గడుస్తున్నా తగ్గని వరద
- డ్రోన్ ద్వారా ఆహారం అందించే విధానాన్ని పరిశీలించిన చంద్రబాబు

**విజయవాడ**

విజయవాడలో బుడమేరు ఉప్పొంగడంతో పలు ప్రాంతాలు వరద గుప్పిట్లో చిక్కుకోవడం తెలిసిందే. రెండ్రోజులు గడుస్తున్నా వరద తగ్గుముఖం పట్టకపోవడంతో, అజిత్ సింగ్ నగర్, తదితర కాలనీలు ఇంకా నీటి - మిగతా3లో



# అందరికీ సాయం

-మొదటిపేజీ తరువాయి

విషయాన్ని గుర్తించినట్లు మంత్రి సీఎంతో అన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో స్వయంగా తన పరిశీలనకు వచ్చిన అంశాలను రాసుకొని వచ్చి మరీ వివరించారు. వీఆర్‌లో ఉండి వరద బాధిత ప్రాంతాల్లో విధులు నిర్వహించేందుకు డీఎస్పీ నుంచి డీఐజీ స్థాయి అధికారులు కొందరు వచ్చారనీ.. ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలనే ఉద్దేశంతో వారు సహాయ చర్యలను నిర్లక్ష్యం చేస్తూ ఆటంకాలు కల్పిస్తున్నారని సీఎం సమీక్షలో చర్చ జరిగినట్లు సమాచారం. వివిధ వ్యవహారాల్లో ఆరోపణలతో ప్రస్తుతం వీఆర్‌లో ఉన్న కొల్లి రఘురామిరెడ్డి, విజయారావు, రఘువీరా రెడ్డి, శ్రీకాంత్, సత్యానంద్, గోపాలకష్ణ వంటి కొందరు అధికారులకు అక్కడ డ్యూటీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రి చెప్పిన సమాచారాన్ని తీవ్రంగా పరిగణించిన సీఎం.. ఆయా అధికారులు డ్యూటీలో ఉన్న ప్రాంతంలో ఆహారం పంపిణీలో నెలకొన్న జాప్యంపై నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అయితే, వీఆర్‌లో ఉన్న ఆ అధికారులను బందోబస్తులో భాగంగా అక్కడ విధుల్లో నియమించినట్లు ఉన్నతాధికారులు సీఎంకు తెలిపారు. పని చేయడం ఇష్టం లేకపోతే ఉద్యోగాలు వదిలేసి ఇంటికి వెళ్లాలని.. ప్రజలు బాధల్లో ఉన్న సమయంలో ఇలాంటి పోకడలను సహించేది లేదని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా తేల్చి చెప్పారు. ఆహార పంపిణీలో మరింత సమన్వయంతో పనిచేయాలన్నారు. సాయంత్రంలోగా పొరుగు జిల్లాల అధికారులతో మాట్లాడి మరో 3 లక్షల ఆహార ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు తెప్పించాలని ఈ సందర్భంగా అధికారులకు సీఎం సూచించారు. వరద బాధితుల సహాయ చర్యలను పర్యవేక్షించేందుకు వార్డుకు ఒక సీనియర్ అధికారికి బాధ్యతలు అప్పగించారు. వరద బాధితులకు



పండ్లు అందజేసే విషయంలో ఉన్న అన్ని అవకాశాలనూ పరిశీలించాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి పండ్లు తెప్పిస్తున్నట్లు సీఎంకు అధికారులు తెలిపారు.

కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే మొదటి ప్రాధాన్యత విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటించారు. బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికీ సాయం అందుతుందని చంద్రబాబు వివరించారు.

నే విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు మరోసారి పర్యటించారు. జోరు వర్షంలో బోటు ఎక్కి సింగ్నగర్కు వెళ్లి బాధితులను పరామర్శించారు. ఉదయమే ఆహారం అందిందా అని వారిని అడిగి తెలుసుకున్నారు. తమకు ఆహారం, తాగునీరు అందాయని ఆయనకు తెలిపారు. తనతో పాటు వచ్చిన మంత్రులను ఇతర ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే సింగ్నగర్ నుంచి ఇతర ప్రాంతాలకు మంత్రులు నారాయణ, కొండపల్లి, కొల్లు రవీంద్ర వెళ్లారు.

వరద బాధితులకు ఆహారం, తాగునీటి పంపిణీ జరుగుతోందని చంద్రబాబు అన్నారు. సహాయచర్యలను మరింత ముమ్మరం చేస్తున్నామని చెప్పారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికీ సాయం అందుతుందని పేర్కొన్నారు. 6 హెలికాప్టర్లు వస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా బోట్ల సంఖ్య కూడా పెంచుతున్నామని పేర్కొన్నారు. వర్షం పడుతున్నా వరద బాధితులకు సాయం ఆపట్లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే తమ మొదటి ప్రాధాన్యతని చంద్రబాబు తెలిపారు. ప్రకాశం బ్యారేజీ నుంచి ఎప్పటికీ రానంత వరద వస్తోందని చెప్పారు.

### ఉన్నతాధికారులతో మరోసారి సమీక్ష

తరువాత అనంతరం చంద్రబాబు ఉన్నతాధికారులతో మరోసారి సమీక్షించారు. హెలికాప్టర్ల ద్వారా ఆహారం, నీళు ,, పాలు అందజేయాలని ఆదేశించారు. మూడు పూటలా బాధితులకు ఆహారం అందించాలని చెప్పారు. చిన్నారులు, గర్భిణులను పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. బోట్లు ఎక్కడెక్కడ తిరుగుతున్నాయో మ్యాపింగ్ చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఒకే ప్రాంతంలో కాకుండా మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్లాలన్నారు.

ఈ క్రమంలోనే కృష్ణా నదికి వస్తున్న వరద నీటిపైనా సమీక్ష నిర్వహించారు. మధ్యాహ్నానికి కొంతమేరకు వరద ప్రవాహం తగ్గుతుందని అంచనా వేస్తున్నట్లు అధికారులు చంద్రబాబుకు తెలిపారు. ఈ క్రమంలోనే లంకగ్రామాల్లో సమస్యలపై అధికారులను అప్రమత్తం చేయాలని ముఖ్యమంత్రి కలెక్టర్లను ఆదేశించారు.

# ఇవి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వచ్చిన వరదలు

-మొదటిపేజీ తరువాయి

జగన్‌కు ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలిపారు. రిటైనింగ్ వాల్ లేకపోతే పూర్తిగా తమ జీవితాలు అతలాకుతలమయ్యేవని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన వైయస్ జగన్.. వైయస్ఆర్‌సీపీ శ్రేణులు సహాయ చర్యల్లో అండగా ఉంటారని బాధితులకు భరోసానిచ్చారు. కాగా, మూడు రోజుల వైయస్ఆర్ జిల్లా పర్యటనను ముగించుకున్న వైయస్ జగన్ ఇప్పటికే విజయవాడ చేరుకున్నారు. విజయవాడలో వరద బాధిత ప్రాంతాల్లో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మద్యాహ్నం పర్యటించనున్నారు. సింగ్‌నగర్ సహా బాధిత ప్రాంతాలను మధ్యాహ్నం మూడు గంటలకు పరిశీలించనున్నారు. ఇవాళ ఇడుపులపాయలో వైఎస్సార్ కు నివాళులు అర్పించిన అనంతరం వైసీపీ అధ్యక్షుడు జగన్ విజయవాడ వచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

ఈ వరద నష్టం వెనుక చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందని, వాయుగుండం కారణంగా భారీ వర్షాలు పడతాయని ఈ నెల 28నే వాతావరణ శాఖ చెప్పిందని, కానీ ఆ హెచ్చరికలను చంద్రబాబు సర్కారు పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. ఇవి ప్రభుత్వ అలసత్వం వల్ల వచ్చిన వరదలు అని స్పష్టం చేశారు. వరద బాధితులకు చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎటు చూసినా నీరే కనిపిస్తోందని, బాధితులు ఎక్కడికి వెళ్లాలో



తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని... ఒక్కరికి కూడా ప్రభుత్వ ఆర్థిక సాయం అందలేదని మండిపడ్డారు. కనీసం తినడానికి తిండి కూడా లేదని, ఎవరిని కదిలించినా కన్నీరు పెట్టుకుంటున్నారని, వారి కన్నీరు కూటమి ప్రభుత్వానికి కనిపించలేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గతంలో ఇంతకంటే భారీ వర్షాలు కురిసినా, వాలంటీరు వ్యవస్థ సాయంతో పరిస్థితులను చక్కదిద్దామని చెప్పారు. ఇవాళ విజయవాడ సింగ్ నగర్ లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, ప్రభుత్వం అరకొర ఏర్పాట్లు చేస్తే ఎలా సరిపోతాయని జగన్ ప్రశ్నించారు.

లక్షల సంఖ్యలో వరద బాధితులు ఉంటే, 6 పునరావాస శిబిరాలు ఎలా సరిపోతాయని నిలదీశారు. విజయవాడలో వరద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చూస్తే, ప్రభుత్వం స్పందించిన తీరు ఏమాత్రం ఆయోదయోగ్యం కాదని విమర్శించారు.

### మెడ వరకు నీళ్లున్నప్పటికీ, కొంతమందికి ఇచ్చారని వెల్లడించిన ఓ యువతి

వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ ఇవాళ విజయవాడ సింగ్ నగర్ లో వరద బాధితులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన, ప్రభుత్వం నుంచి వరద బాధితులకు సాయం అందలేదని ధ్వజమెత్తారు. కాగా, బాధితులతో జగన్ మాట్లాడుతున్న సమయంలో, ఓ యువతి నిర్మొహమాటంగా సమాధానం చెప్పిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఇంతకీ ఆ వీడియోలో ఏముందంటే..."మీకు ప్రభుత్వ సాయం అందిందా... ఇంకా అందలేదా?" అని జగన్ ఓ మహిళను అడగ్గా... పక్కనే ఉన్న యువతి స్పందిస్తూ... "నీళ్లు మెడ వరకు ఉన్నాయి... పాపం, వాళ్లయినా ఎలా ఇస్తారు? అప్పటికీ కొంతమందికి వరద సాయం పంపిణీ చేశారు" అని స్పష్టం చేసింది.

# ఎమ్మెల్సీ, ఎంపీల వరకు ఓకే

**విజయవాడ :** వైసీపీ విషయంలో చంద్రబాబు స్కెచ్ ఏంటి? పూర్తిగా నిర్వీర్యం చేస్తారా? లేకుంటే అవసరం మేరకు మాత్రమే చేరికలను ప్రోత్సహిస్తారా? అసలు ఆయన మదిలో ఏముంది? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. మొన్నటి ఎన్నికల్లో కూటమి భారీ మెజారిటీతో విజయం సాధించింది. 175 స్థానాలకు గాను 164 చోట్ల విజయం సొంతం చేసుకుంది. వైసీపీని కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం చేసింది. ఆ పార్టీకి చెందిన పెద్దపెద్ద నాయకులు సైతం ఓడిపోయారు. తాజా మాజీ మంత్రుల్లో ఒక్కరు మాత్రమే గెలిచారు. గెలిచిన 11 సీట్లలో ముగ్గురు మాత్రమే ఎంతో కొంత పవర్ ఫుల్. మిగతావారు పెద్ద లెక్క కూడా కాదు. అయితే ఇప్పుడు వైసీపీని క్లోజ్ చేయాలని ప్రత్యర్థులు భావిస్తారు. అయితే ఈ విషయంలో చంద్రబాబు వేరే ఆలోచనతో ఉన్నట్లు సమాచారం. కేవలం అవసరం మేరకు మాత్రమే వైసిపి నేతలను పార్టీలో చేర్చుకోవాలని చూస్తున్నారు. అవసరం లేనివారిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లో చేర్చుకోకూడదని భావిస్తున్నారు. ముఖ్యంగా రాజ్యసభ, ఎమ్మెల్సీలను మాత్రమే పార్టీలోకి తీసుకోవాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.రాజ్యసభలో టిడిపికి కనీస ప్రాతినిధ్యం లేదు. 2019 ఎన్నికల్లో టిడిపి కేవలం 23 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. అందుకే గత ఐదేళ్లుగా రాజ్యసభ, ఎమ్మెల్సీ పదవులు టిడిపికి చిక్కలేదు. ఆ రెండు పెద్ద సభల్లో టిడిపి ప్రాతినిధ్యం తగ్గుతూ వచ్చింది. ముఖ్యంగా రాజ్యసభ సీట్లు తగ్గుముఖం పట్టడం ఆ పార్టీకి లోటే. పార్టీ ఆవిర్భావం నుంచి రాజ్యసభలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే తొలిసారి. చివరిగా ఉన్న సభ్యుడు కనకమెడల రవీంద్ర కుమార్ కూడా ఎన్నికలకు ముందు పదవీ విరమణ చేశారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయినా.. శాసనమండలిలో మాత్రం టిడిపికి ఎక్కువ మంది ఎమ్మెల్సీలు ఉండేవారు.



అయితే ఒక్కొక్కరు పదవీ విరమణ చేస్తుండడంతో ఖాళీ అవుతూ వచ్చింది. అయితే పట్టభద్రులతో పాటు ఎమ్మెల్యేల కోటా కింద గత ఏడాది నలుగురు ఎమ్మెల్సీలు టిడిపి తరపున గెలిచారు. ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ పట్టభద్రుల స్థానం నుంచి టిడిపి అభ్యర్థులే ఘనవిజయం సాధించారు. మరోవైపు ఎమ్మెల్యేల కోట కింద అనూహ్యంగా పంచుమర్తి అనురాధ సైతం గెలిచారు. ప్రస్తుతం శాసనమండలిలో తెలుగుదేశం పార్టీకి 8 మంది వరకు ఎమ్మెల్సీలు ఉన్నారు. అదే వైసీపీకి 38 మంది వరకు ఉన్నారు. అందుకే వీలైనంతవరకు ఎమ్మెల్సీలను తమ వైపు లాక్కోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేయిస్తున్నారు.రాజ్యసభలో వైసీపీకి 11 మంది ఎంపీలు ఉన్నారు. నిన్న మోపిదేవి వెంకటరమణ తో పాటు బీదా మస్తాన్ రావు రాజీనామా చేశారు. మరికొందరు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఎమ్మెల్సీలు పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, బల్లి కళ్యాణ్ చక్రవర్తి వైసీపీని వీడారు. కేవలం పార్టీకే కాకుండా పదవులకు రాజీనామా చేశారు.అయితే శాసనమండలి, రాజ్యసభల్లో ప్రాతినిధ్యం లేకపోవడం వల్లే చంద్రబాబు వారిని చేర్చుకుంటున్నారని తెలుస్తోంది. అయితే మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయిన చాలామంది నేతలు వైసిపికి గుడ్ బై చెప్పారు. వారి విషయంలో మాత్రం చంద్రబాబు ఎటువంటి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజ్యసభ, శాసనమండలిలో ప్రాతినిధ్యం పెంచుకోవడం అవసరం కాబట్టి వారితో రాజీనామా చేయిస్తున్నారు. పార్టీలో చేర్చుకుంటున్నారు. వారికి అదే పదవులు ఇవ్వడమో.. లేకుంటే నామినేటెడ్ పదవులు సర్దుబాటు చేయడమో చేయనున్నారు.

## 11.5 లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తినా అమరావతి చెక్కుచెదరలేదు




-మొదటిపేజీ తరువాయి

వేయాలన్నది జగన్ కల అని, ఆ కలను సాకారం చేసేందుకు కొందరు కృషి చేస్తున్నారని నిమ్మల మండిపడ్డారు. ఈ దిశగా కొన్ని పేటీఎం బ్యాచ్ లు, పెయిడ్ చానళ్లు తీవ్రస్థాయిలో దుష్ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. 11.5 లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తినా అమరావతి చెక్కుచెదరలేని ఉద్ఘాటించారు. అమరావతిపై ఫేక్ న్యూస్ ఎవరూ నమ్మవద్దని, రాజధాని అమరావతికి ఎలాంటి ముప్పు లేదని స్పష్టం చేశారు. అమరావతిపై విషం చిమ్మడం వైసీపీకి మొదటి నుంచీ అలవాటేనని విమర్శించారు. కృష్ణా నది కరకట్టపై మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం వద్ద షట్టర్ కు ఐదేళ్లుగా గ్రీజు పెట్టలేదని అన్నారు. ప్రకాశం బ్యారేజిలోకి నాలుగు బోట్లు కొట్టుకురావడం వెనుక వైసీపీ కుట్ర ఉండొచ్చని నిమ్మల వ్యాఖ్యానించారు. వైసీపీ నేతలు అంత దుర్మార్గం చేయగల ఘనులేనని, అందులో ఆశ్చర్యపోనక్కర్లేదని పేర్కొన్నారు.కృష్ణా నదిలో ఇంత వరద నీరు ఎప్పుడూ చూడలేదని నిమ్మల వెల్లడించారు. వరద ప్రాంతాల్లో సమర్థంగా సహాయ చర్యలు అందిస్తున్నామని తెలిపారు. ఇటువంటి సంక్షోభ సమయాల్లో ఎలా పనిచేయాలో చంద్రబాబుకు తెలుసని నిమ్మల స్పష్టం చేశారు. సీఎం స్వయంగా వరద ప్రాంతాల్లోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని వివరించారు. ఆయన రాత్రి కూడా ముంపు ప్రాంతాల్లోనే ఉండి, అధికారులను అప్రమత్తం చేశారని తెలిపారు. బుడమేరుకు గండ్లు గత ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనం అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. గత ఐదేళ్లుగా బుడమేరులో లైనింగ్, విస్తరణ పనులు చేపట్టలేదని ఆరోపించారు. ప్రాజెక్టు గేట్ల నిపుణుడు కన్నయ్యనాయుడిని ప్రకాశం బ్యారేజి వద్దకు తీసుకెళుతున్నామని, ప్రకాశం బ్యారేజి వద్దకు కొట్టుకువచ్చి గేట్లకు అడ్డుగా ఉన్న బోట్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ రాత్రికి ప్రకాశం బ్యారేజి వద్ద మరమ్మతు పనులు నిర్వహిస్తారని వెల్లడించారు. బుడమేరుకు పడిన మూడు గండ్లను కూడా ఈ రాత్రికి పూడ్చేందుకు ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు.

## విజయవాడలో వరద బాధితులకు డ్రోన్ ద్వారా ఆహారం

-మొదటిపేజీ తరువాయి

ముంపులోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలకు ఏపీ ప్రభుత్వం డ్రోన్ల సాయంతో ఆహారం అందిస్తోంది. ఇవాళ డ్రోన్ల ద్వారా ఫుడ్ ప్యాకెట్లు సరఫరా చేసే విధానాన్ని సీఎం చంద్రబాబు ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులు వివరించిన తీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం ఆమోదంతో, అధికారులు ఈ సాయంత్రం అజిత్ సింగ్ నగర్ లోని ఓ అపార్ట్ మెంట్ పై ఉన్న ప్రజలకు డ్రోన్ ద్వారా ఆహారం అందించారు. ఫుడ్ ప్యాకెట్ సహా డ్రోన్ నిమిషం వ్యవధిలోపే అపార్ట మెంట్ పైకి చేరుకోవడం విశేషం. దీనికి సంబంధించిన వీడియోను ఏపీ విపత్తు నిర్వహణ శాఖ సోషల్ మీడియాలో పంచుకుంది.

## అతిగా వ్యవహరిస్తున్న ఐఏఎస్, ఐపీఎస్

-మొదటిపేజీ తరువాయి

ఆ ప్రభుత్వానికి సహకరించారు.. ఆ ప్రభుత్వ పెద్దలకు వెన్నుదన్నుగా నిలిచారు.. అంతటితో ఆగకుండా ప్రభుత్వ ఆదేశాలతో తమను వేధించారు అన్నది హైలెట్ అవుతోంది. అప్పటి పాలకుల ఆదేశాలు పాటించిన అధికారులు టార్గెట్ అవుతున్నారు. అప్రాధాన్య పోస్టులే కాదు.. వారు అసలు అధికారులే కాదన్నట్టు.. చిన్నపాటి ఉద్యోగులుగా కూడా చూడడం లేదు. కనీసం వారికి పోస్టింగ్ ఇవ్వడం లేదు కదా.. నేరుగా రెండు పూటలా వచ్చి సంతకాలు పెట్టమని చెబుతున్నారు. ఖాళీగా కార్యాలయంలో కూర్చోవాలని ఆదేశాలు ఇస్తున్నారు. గడిచిన ఐదేళ్ల కాలంలో చాలామంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అతిగా వ్యవహరించారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాలను పాటిస్తూ ప్రత్యర్థులను వేధించారు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం రావడంతో అలా వేధించిన అధికారులను వెంటాడడం ప్రారంభించారు. 19 మంది ఐపీఎస్ అధికారులకు అసలు పోస్టింగులు ఇవ్వలేదు. అయితే ప్రతిరోజు వారు వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు డిజిపి కార్యాలయంలో కూర్చోవాలని ఆదేశాలు ఇచ్చారు. అయితే ఇలా ఆదేశాలు ఇచ్చిన డిజిపి కూడా ఒక అధికారి కావడం విశేషం.ప్రభుత్వాలు మారుతున్న ప్రతిసారి రాజకీయ ప్రత్యర్థులను వేధించడం అనేది కామన్. కానీ అంతకుమించి ఇప్పుడు అధికారులు వేధింపులకు గురవుతున్నారు. ఇలా వేధిస్తున్నది కూడా అధికారులే. ప్రభుత్వ పెద్దలు చెప్పారనో, ప్రమోషన్ల కోసమనో వారి ఆదేశాలు పాటిస్తే మూల్యం చెల్లించుకునేది కూడా అధికారులే. అందుకే ప్రభుత్వాల ఆదేశాల కంటే తమ మనస్సాక్షిని అధికారులు నమ్ముకోవడం ముఖ్యం. ప్రాథమిక స్థాయి నుంచి చదువులో ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చుంటారు. కానీ రాజకీయ నేతలు చేసిన తప్పిదాలకు తాము మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్న విషయాన్ని అధికారులు గ్రహించుకోవాలి. ప్రభుత్వాల పదవీకాలం ఐదేళ్లు. కానీ ప్రభుత్వ అధికారుల సర్వీస్ 60 ఏళ్లు. కానీ ఐదేళ్ల పాటు పదవిలో ఉంటున్న నేతల ఆదేశాలను పాటించి.. 60 ఏళ్ల సర్వీస్ ఉన్న అధికారులు మూల్యం చెల్లించుకుంటున్నారు. జైలుకు వెళ్తున్నారు. నేతలు జైలుకు వెళ్లి పదవులు తెచ్చుకుంటున్నారు. కానీ అధికారులు జైలుకు వెళ్లి అవినీతి మరకను, అప్రతిష్టను మూటగట్టుకుంటున్నారు. అందుకే అధికారుల్లోమార్పు రావాలి. వారు సంఘటితం కావాలి. వారిలో చైతన్యం రావాలి. అప్పుడే మార్పు అనేది సాధ్యపడుతుంది. లేకుంటే అపఖ్యాతి మూటగట్టుకోవడం ఖాయం.

## అంతుచిక్కని రోజా వ్యూహం....

**తిరుపతి :** మాజీ మంత్రి రోజా పొలిటికల్ ఫ్యూచర్‌పై ఆసక్తికర చర్చ జరుగుతోంది. వైసీపీతో కటీఫ్‌కు సిద్ధపడుతున్నారనే ప్రచారాన్ని తాజాగా ఖండించిన రోజా? ఇంకా కొన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా సస్పెన్స్ కంటిన్యూ చేస్తున్నారని అంటున్నారు. తన సోషల్ మీడియా అకౌంట్లలో వైసీపీ అధినేత జగన్ ఫొటోను? వైసీపీ పేరును రోజా తొలగించినట్లు ఇటీవల ప్రచారం జరిగింది.తమిళ రాజకీయాల్లోకి వెళ్లనున్నందునే ఆమె ఇలా జగన్ ఫొటోను తొలగించారని విమర్శలు వినిపించాయి. ఐతే తమిళ రాజకీయాల్లోకి వెళతానని తన ప్రత్యర్థులు దుష్ప్రచారం చేస్తున్నారని చెబుతున్న రోజా?. తన సోషల్ మీడియా అకౌంట్ల నుంచి వైసీపీ, జగన్ ఫొటోను ఎందుకు తొలగించారో చెప్పకపోవడమే అనుమానాలను తావిస్తోందంటున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ మంత్రి రోజా దాదాపు రెండున్నర నెలలుగా సైలెంట్‌గానే ఉంటూ వస్తున్నారు. గుళ్లూ గోపురాల చుట్టూ తిరుగుతూ రాజకీయాలకు తనకు ఏం సంబంధం లేనట్లే వ్యవహరించారు. ఇదే సమయంలో తన సొంత నియోజకవర్గం నగరిలో పార్టీ నేతల నుంచి సహాయ నిరాకరణ ఎదుర్కొంటున్న రోజా?. పక్కనే ఉన్న తమిళనాడు రాజకీయాలపై ఫోకస్ చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. రోజా తమిళ పాలిటిక్స్‌పై నెల రోజుల నుంచి ఉధృత ప్రచారం జరిగినా? ఆమె ఇన్నాళ్లు నోరు విప్పలేదు. గత వారం చెన్నైలో తమిళ పత్రిక ఇంటర్వ్యూ ఇచ్చిన రోజా?. తనకు విజయ్ పార్టీలోకి వెళ్లాలనే ఆలోచన లేదని చెప్పారు. అయితే రోజా రాజకీయ ప్రస్థానంపై తెలుగునాట ప్రచారం జరిగితే.. ఆమె తమిళ గడ్డపై ఇంటర్వ్యూ ఇవ్వడంపైనా అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. తమిళనాడులో తన కోసం చర్చ జరిగేలా ఆమె ఆ ఇంటర్వ్యూ ఇచ్చారా? అంటూ రోజా ప్రత్యర్థులు ప్రశ్నించడం మొదలుపెట్టారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న శిద్దా రాఘవరావు దంపతులు



(షణ్ముఖ వెలుగు, శ్రీశైలం, సెప్టెంబర్ 2)
శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు దర్శించుకున్నారు. సోమవారం కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా దేవ స్థానం ఇ.ఓ.పె ద్ది రాజు వేద పండితులతో కలసి శిద్దా రాఘవరావు దంపతులకు ఘన స్వాగతం పలికారు. (తరువాయి 4లో...)

# తుఫాన్ వలన ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు

## కలెక్టర్ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 2)
తుఫాన్ ప్రభావం జిల్లాలో లేదని, మార్కాపురం డివిజన్ పరిధిలో ఎక్కువ వర్షపాతం నమోదు కావడంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాల్లో ప్రజలు అటువైపు వెళ్లకుండా అవసరమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వైపు వెళ్లరాదని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా మీడియాతో మాట్లాడుతూ,తుఫాన్ ప్రభావం జిల్లాలో లేదని, మార్కాపురం డివిజన్ పరిధిలో ఎక్కువ వర్షపాతం నమోదు కావడంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాల్లో ప్రజలు అటువైపు వెళ్లకుండా రెవెన్యూ పోలీసు ఇరిగేషన్, పంచాయతీ రాజ్ అధికారులను సమన్వయం చేసి అవసరమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు, పిల్లలు వాగుల వైపు వెళ్లకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా వున్న ఎన్టిఆర్ జిల్లాకు సహాయక చర్యల నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా కొత్తపట్నం, సింగరాయకొండ ప్రాంతాలను 35 బోట్లను పంపించినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ఫుడ్ ను కూడా పంపడం జరుగుచున్నదని, మధ్యాహ్నానకు 25 వేల భోజన పాకెట్స్ ను పంపించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అలాగే రాత్రికి మరో 50 వేల భోజన పాకెట్స్ ను పంపనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాలు, మంచినీరు, బ్రెడ్, తదితర నిత్యావసర వస్తువులను పంపుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా నుండి సహాయక చర్యల్లో భాగంగా కొంతమంది రెవెన్యూ సిబ్బంది పంపడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. తుఫాన్ ప్రభావం ఉన్న జిల్లాల్లో తుఫాన్ బాధితులకు సహాయం చేయుటకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వస్తే జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియ చేశారు. జిల్లాలో నష్టం అంచనాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

# ప్రజలు మేలు కోరే నాయకుడు పవన్ కళ్యాణ్

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

## పవన్ కళ్యాణ్ పేద ప్రజల అభివృద్ధి కోరుకునే వ్యక్తి

## ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 2)
జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని సంతపేట మునిసిపల్ హైస్కూల్లో రక్తదాన శిబిరం, మొక్కలు నాటే కార్యక్రమం, కేక్ కటింగ్, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అలానే కర్నూల్ రోడ్డు బ్రిడ్జి కింద డొక్కా సీతమ్మ పేరు మీద 500 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ , ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ,ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత ముఖ్య అతిథులుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ప్రజలు మేలు కోరే నాయకుడు పవన్ కళ్యాణ్ అని అలాంటి నాయకుడు పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి నన్ను ముఖ్యఅతిథిగా చాలా ఆనందంగా ఉందని జన సైనికులకు ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పేద ప్రజల అభివృద్ధి కోరుకునే వ్యక్తి అని ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుగా అండగా ఉంటారని, అలాంటి నాయకుడు పుట్టినరోజున ఇలాంటి రక్తదానం,అన్నదానం, కార్యక్రమాలు చేయడం మంచి పరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా షేక్ రియాజ్ మాట్లాడుతూ మా అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు మా అందరికీ పండగ లాంటిదని మా నాయకుడు బాటలో రానున్న రోజుల్లో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని జన సైనికులకు ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు సుంకర సాయి బాబా ,ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు (తరువాయి 4లో...)

# ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా చర్యలు చేపట్టాలి

## బాపట్ల జిల్లా ముంపు గ్రామాల్లో మంత్రి గొట్టిపాటి పర్యటన

## 40వేల మందికి ఆహారం సిద్ధం



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 2)
విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ బాపట్ల జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. బొమ్మనవాని పాలెం, కొల్లూరు, పెద్ద లంక, అన్నవరపు లంక, ఈపురు లంకతో పాటు ఇతర ముంపు గ్రామాల్లో ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కృష్ణ నది నుంచి వరద ప్రవాహం అంతకంతకు పెరుగుతుండడంతో (తరువాయి 4లో...)

# విధి నిర్వహణలో అమరుడైన వెస్లీని పోలీసులు స్ఫూర్తిగా తీసుకోవాలి

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 2)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రధాన భద్రత అధికారిగా విధులు నిర్వహిస్తూ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఒంగోలు చర్చి సెంటర్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, పోలీస్ అధికారులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాల్మన్ కేరీ వెస్లీ పోలీస్ శాఖ యొక్క గౌవరం ఇదుమదింపజేసే విధంగా విధులు నిర్వహించారని, సమాజ రక్షణకు (తరువాయి 4లో...)



# ప్రజలు ధైర్యంగా ఉండాలి


## సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 2)
లంక గ్రామాలలో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలను అధికారులు, నాయకులతో కలసి పర్యవేక్షించి, అధికారులతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళీ కృష్ణ, మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, వేగశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ప్రకాశం బ్యారేజ్ కట్టిన తర్వాత ఇంతవరకు కనివిని ఎరుగని రీతిలో ఎక్కువ వరద రావడం జరిగింది. 11 లక్షల క్యూసెక్కుల పైన నీరు క్రిందకి విడుదల చేయడం జరిగింది. అధికారులతో సమన్వయం చేసుకొని వారిని పునారావాస కేంద్రా లకు తరలించే ప్రయత్నం చేస్తున్నాం. వారికి నిత్యవసర సరుకులు, ఆహారం తాగునీరు అందించడం జరుగుతుంది. దాదాపుగా 40 పడవలను (తరువాయి 4లో...)

# డ్రగ్స్ స్వాధీనం

(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, సెప్టెంబర్ 2)
డ్రగ్స్ అక్రమ రవాణాలో భాగంగా టంగుటూరు టోల్ ప్లాజా వద్ద రూ.1,95,000 విలువైన 39 గ్రాముల డ్రగ్స్ ను పోలీసుల స్వాధీనం చేసుకున్నారు. ఒకరి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.




బెంగళూరు నుంచి ఎన్ హెచ్ 16 మీదగా రోడ్డు మార్గం ద్వారా డ్రగ్స్‌ను నిందితుడు అజ్గర్ మహమ్మద్ తరలిస్తున్నట్టు సీఐ హాజరత్తయ్య తెలిపారు. విచారణలో బెంగళూరు కు చెందిన షాహిద్ వద్ద కొనుగోలు చేసి గుంటూరు తరలిస్తున్నట్టు విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. మీడియా సమావేశంలో టంగుటూరు ఎస్‌ఐ నాగమల్లేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న శిద్దా రాఘవరావు దంపతులు





ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం 'అనంతరం ఆలయ ఇ.ఓ.పెద్దిరాజు, వేదపండితులు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, సతీమణి లక్ష్మీ పద్మావతికి తీర్థ ప్రసాదాలు, వేధ ఆశీర్వచనంతో స్వామి వారి చిత్ర పటమును అందచేశారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో జ్యోతి గ్రానైట్ సి. ఓ.ఓ.ఎమ్.శివరామ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఆలయ అర్చకులు, పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మేలు కోరే నాయకుడు పవన్ కళ్యాణ్

చనపతి రాంబాబు, కృష్ణ ,పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యులు బొందిల శ్రీదేవి,ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్, సీనియర్ నాయకులు నాగిశెట్టి బ్రహ్మయ్య, ఒంగోలు నగర టీడీపీ అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరావు, సూపర్ బజార్ మాజీ ఛైర్మన్ తాత ప్రసాద్, తెలుగుదేశం నాయకులు బండారు మదన్, కుసుమ కుమారి, బీజేపీ నాయకులు యోగయ్య యాదవ్, బొద్దులూరి ఆంజనేయులు, కార్పొరేటర్స్ అంబూరి శ్రీను, రవి తేజ, పసుపులేటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.






# ప్రజలు ధైర్యంగా ఉండాలి





అందుబాటులో ఉంచాం. ఎటువంటి విపత్కర పరిస్థితి ఎదురైనా కూడా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం. అన్ని శాఖలను సమన్వయపరచుకొని సహాయ కార్యక్రమాలు అందిస్తామన్నారు. ప్రజలు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు.





# జనం కోసం జీవించిన వైఎస్సార్ కరేడు గ్రామంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 2)

మండల పరిధిలోని కరేడు గ్రామంలో సోమవారం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ టీచర్స్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలి రెడ్డి పాల్గొన్నారు. జనం కోసం జీవించి వారి అభివృద్ధి కోసమే రాజకీయాలు చేసిన వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కరేడు గ్రామంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి వారికి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ , 108, ఫీజు రే ఎంబర్స్మెంట్ లాంటి కార్యక్రమాలు చరిత్రలో నిలిచి పోయారన్నారు. ఆయన అడుగుజాడల్లో నేటి రాజకీయ నాయకులు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పందలపు సుందరమ్మ, మాజీ సర్పంచ్ కొక్కిలగడ్డ వెంకట కృష్ణారావు, మిరియం రమేష్, సవరం వెంకట్రావు, దారా శీను, గొల్ల పోతు నరసింహారావు, కొట్టే మాల్యాద్రి, మాకా శ్రీను, బత్తుల సుందర్ రామిరెడ్డి, రామాల కృష్ణారెడ్డి, మిరియం రవి, నాయుడు ఏడుకొండలు, షేక్ వలి, వల్లభుని రామనాథం, గొల్లపోతు ఫణింద్ర, పీతా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.. అనంతరం కార్యక్రమంలోపాల్గొన్న వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, సెప్టెంబర్ 2)

వరదయ్య పాలెం మండలం నందు కేబిజి ప్యాలెస్‌లో సోమవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జన సైనికుల వైద్య శిబిరం విజయవంతంగా మెగా రక్తదాన శిబిరంకు జిల్లా ఇంచార్జ్ కిరణ్ రాయల్ ఇతర నాయకులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా ఆహ్వానించిన ఎంఎల్ఏ కోనేటి ఆదిమూలం గైర్హాజరు కావడంపై జనసైనికుల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వధర్మం పాటించక ఏకపక్షంగా వ్యవహరిస్తూ అవమానించారని జన సైనికులు,పవన్ కళ్యాణ్ అభిమానులు,జనసేన నాయకులు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర మండలాల్లో జరిగిన కార్యక్రమాలకు హాజరై వరదయ్యపాలెం మండలంలో జరిగిన కార్యక్రమానికి మాత్రం రాకపోగా తాను అందుబాటులో లేనని తిరుమలకు వెళుతున్నానని ఎమ్మెల్యే చెప్పడంతో ఖంగుతిన్న కూటమి నాయకులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు జనసేన నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు కార్యకర్తల స్పష్టం చేశారు.

## స్మశానానికి దారి లేదు, అంగన్‌వాడీ స్కూల్ లేదు

### వినతి పత్రం అందజేసిన గిరిజన కాలనీవాసులు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, సెప్టెంబర్ 2)

తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం ఏవో రఘురామయ్యకు మనిషి చనిపోయిన తర్వాత స్మశానానికి తీసుకు వెళ్ళడానికి సరైన దారి లేదని, మా కాలనీలో సుమారు 35 మంది చిన్న పిల్లలు ఉన్న అంగన్వాడి స్కూలు లేదని, కనీసం వీధిలైట్లు కూడా లేవని కనీసం మాది ఒక గిరిజన కాలనీ ఉందని పట్టించుకోండి సార్ అని వినతి పత్రం ఇచ్చారు. దీనికి సంబంధించిన అధికారులు స్పందించి పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిఐటియు నాయకులు కే. లక్ష్మయ్య,కే మునెయ్య , ఎస్ కె రియాజ్ బాషా , సామీయేలు, భీమ్ సేన నాయకులు ప్రభాకర్, గ్రామ వార్డు మెంబర్ నిర్మలమ్మ, గ్రామ పెద్ద సుబ్బయ్య కోరారు.



# విధి నిర్వహణలో అమరుడైన వెస్లీని పోలీసులు స్ఫూర్తిగా తీసుకోవాలి

తమ సమయాన్ని, జీవితాన్ని త్యాగం చేయడంతోపాటు ప్రాణాలను సైతం అర్పించడం, విధి నిర్వహణ పట్ల వారికున్న అంకిత భావాన్ని తెలియచేస్తోందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను ఫణంగా పెట్టి అమరుడైన ఆయనను పోలీసులు స్ఫూర్తిగా తీసుకోని వారి వారి విధులకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సాల్మన్ కేరీ కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ అన్ని విధాలా అండగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐలు రమణ రెడ్డి, సీతారామరెడ్డి, ఎస్సైలు కిషోర్ బాబు, బ్రహ్మనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా చర్యలు చేపట్టాలి



బాపట్ల పరిధిలో ఉన్న మొత్తం 9 లంక గ్రామాల ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు చేరవేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అందుబాటులో ఉన్న బోట్లను వినియోగించుకోవాలని కోరారు.

**40వేల మందికి ఆహారం సిద్ధం :** క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్న మంత్రి గొట్టిపాటి సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఇప్పటి వరకు వరద బాధితులకు అందుతున్న సాయంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలు ఎవరూ కూడా ఆకలితో ఉండకూడదన్నారు. వారి కోసం ఆహార పొట్లాలను స్వయంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సిద్ధం చేయించారు. బాపట్ల, పొన్నూరు, రేపల్లే, విజయవాడలోని వివిధ వరద ప్రభావిత ప్రాంతాలకు ఆహార పొట్లాలను సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. సుమారు 40 వేల మందికి సరిపడా ఆహార పొట్లాలను సిద్ధం చేసినట్లు చెప్పారు.

**500 మందితో రంగానికి సిద్ధం :** మరోవైపు విద్యుత్ శాఖ పై కూడా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వరుస సమీక్షలు చేపట్టారు. విద్యుత్ శాఖకు సంబంధించిన ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని మూడు డిస్కంల సీఎండీలకు నిరంతర పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. వరద ప్రభావం ఎక్కువగా ఉన్న సీపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సమస్యలను చక్కదిద్దేందుకు ఈపీడీసీఎల్ నుంచి 300 మంది, ఎస్పీడీసీఎల్ 200 మంది పైగా టెక్నీషియన్లను రప్పించినట్లు మంత్రి తెలిపారు. వరద ప్రవాహం తగ్గిన వెంటనే సిబ్బందిని 200 టీములుగా రంగంలోకి దింపేలా ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చని పేర్కొన్నారు.





# ఉలవపాడులో ఘనంగా డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 2)

మండల కేంద్రమైన ఉలవపాడులో డాక్టర్ వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైయస్సార్‌సీపీ ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆయన ఇంకా బతికే ఉన్నాడని, ప్రతి కుటుంబంలో మంచి చేశాడని రాజశేఖర్ రెడ్డి యే యే పథకాలు అమలు చేశాడు అవన్నీ గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర ప్రజలకు మేలు చేశాడని, 108, ఫీజు రియంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ, రైతు భరోసా మొదలైన ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టాడని ఆయన కొనియాడారు. అనంతరం భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్, వైస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలు,వైఎస్సార్ అభిమానులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# మాదాలవారిపాలెంలో ఉచిత వైద్య శిబిరం







(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 2)

మండలంలోని మాదాల వారి పాలెం గ్రామపంచాయతీలోని రామాయణ కండ్రికలో సోమవారం డాక్టర్ చరత్ చంద్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం (యూపీహెచ్సీ పొదిలి) నిర్వహించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంకి డాక్టర్ శరత్ చంద్ర హాజరై 71 మంది రోగులకు వివిధ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. అలానే సిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరాలు కామా జలుబులు, ఒళ్ళు నొప్పులు ఉన్నవారిని గుర్తించి వారికి వివిధ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో మలేరియా, డెంగీ లక్షణాలు ఉన్న వాళ్ళని గుర్తించి వారికి ఆర్డిటి కిట్లు పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ శరత్ చంద్ర, సూపర్వైజర్ మెరీనా, స్థానిక సిహెచ్ఓ అవినాష్, సుప్రజ, సుభాని, కుమారస్వామి, ఏఎన్ఎం జిలాని బేగం, వివిధ పంచాయతీ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# సంతపేట మున్సిపల్ స్కూల్లో జనసేన పార్టీ రక్తదానం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 2)

ఏపీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భముగా ఒంగోలులో సంతపేట మున్సిపల్ స్కూల్లో జన సేన పార్టీ రక్త దానం ఏర్పాటు చేసింది.. చెట్లు నాటే కార్యక్రమం , జన్మదిన వేడుకల్లో ఎన్డీయే కూటమి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి , ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జనసేన జిల్లా అధ్యక్షులు రియాజ్ సభలో పాల్గొన్నారు. సభలో ప్రసంగించిన బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నీతి, నిజాయితీ గల నాయకుడన్నారు. గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అడుగడునా వ్యతిరేకించి, ఆంధ్రప్రదేశ్ లో బిజెపీ,టీడీపీ,జన సేన ఎన్డీయే కూటమి ఏర్పాటులో బిజెపి పార్టీని ఒప్పించటంలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. ఏ విధంగానైనా వైఎస్ఆర్సీపీ పార్టీని ఓడించాలని తానే ఒక అడుగు వెనక్కు తగ్గి మూడు పార్టీలను కలిపి ఎన్డీయే కూటమికి కనీవినీ ఎరుగని రీతిలో విజయదుందుభి మ్రోగించిన గొప్ప త్యాగ శీలి అని కొనియాడారు. మోడీకి అత్యంత ఇష్ట మైన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, ఇటీవల కాలంలో ఒక సందర్భముగా విలేఖరుల ప్రశ్నకు జవాబు చెబుతూ నాకు పరిపాలనా క్రొత్త అనుభవము లేక పోవచ్చు కానీ 30 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా చేసిన అనుభవము కల్గిన చంద్ర బాబు నాయుడు నాయకత్వములో పని చేయడం మా అదృష్టము అన్న గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. ఇచ్చిన మాట కోసం కౌలు రైతులకు 30 కోట్ల రూపాయలు సొంత డబ్బులు పంపిణీ చేసిన గొప్ప మనసు కల్గిన వ్యక్తి పవన్ కళ్యాణ్ కొనియాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# విలాసవంతమైన జీవితాన్ని త్యాగం చేసిన పవన్ కళ్యాణ్

## నెల్లూరు సిటీ పర్యవేక్షకులు గునుకల కిషోర్









(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 2)

భావితరాల బంగారు భవిత కోసం తన విలాసవంతమైన జీవితాన్ని త్యాగం చేసిన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదిన నాడు వారి స్పూర్తితో మరణాంతరం మా అవవయ దానాన్ని అంగీకారం తెలుపుతున్నామన్నారు. ఎంతో నిబద్ధతతో ప్రజా ప్రభుత్వం లో భాగస్వాముగా డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టి అధ్యయనం చేస్తున్న వారి ఆశయాలు అణగారిన వర్గాలకు అండగా నిలవాలని, రాజ్యాధికారం అన్ని వర్గాలకు అందాలని, సమస్యలు లేని సమాజం స్థాపించాలని. ఆంధ్రప్రదేశ్ అన్ని విధాల అభివృద్ధి చెందాలన్న వారి ఆశయం నెరవేరాలని, అన్నిటికి మించి అన్న ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు నెల్లూరు సిటీ పర్యవేక్షకులు, గునుకల కిషోర్, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తెలిపారు.

**భారీ మెడికల్ మెడికల్ క్యాంపు :** జనసేనాని జన్మదిన వేడుకలు ముఖ్య అతిథిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం, గోమతినగర్ నందు భారీ మెడికల్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం జనసేన నాయకులు శ్యామ్ ఆధ్వర్యంలో జనసేన మద్దతు దారులతో ఆర్గాన్ డొనేషన్ ప్లెడ్జ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి మెడికల్ క్యాంపు ప్రారంభించారు. నెల్లూరు లోని డాక్టర్ వెంకటకృష్ణ-చిన్నపిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ రామానాయుడు-కీళ్ల ఎముకల నిపుణులు, డాక్టర్ రేష్మ-గర్భకోస వ్యాధి నిపుణురాలు, డాక్టర్ శ్రీనివాస రెడ్డి- షుగర్ వ్యాధి నిపుణులు, డాక్టర్ ముని లక్ష్మి-జనరల్ వైద్య నిపుణురాలు,డాక్టర్ సత్యనాథ్-దంత వైద్య నిపుణులు, డాక్టర్ కిరణ్,డాక్టర్ కృష్ణ ప్రసాద్-కంటి వైద్య నిపుణులు నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో అనేక మంది పేదలు పాల్గొని వైద్య చికిత్సతో పాటు మందులు ఉచితంగా పొందారు.

# పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో జనసైనికులు నడవాలి









(షణ్ముఖ వెలుగు, కావలి, సెప్టెంబర్ 2)

కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ లో, జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం పాల్గొన్నారు. భారీ కేక్ను కట్ చేసి అభిమానులకు, నాయకులకు పంచిపెట్టారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన అభిమానులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో జనసైనికులు నడవాలని, ఆయన చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. వచ్చే పవన్ జన్మదినం నాటికి గ్రూపులు వీడి అందరూ సమిష్టిగా ఉంటూ ఒకే నాయకత్వంలో జన్మదిన వేడుకలు నిర్వహించాలని కోరారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని భగవంతుడిని కోరుకుంటున్నానని, అభివృద్ధి ప్రధాత చంద్రబాబుతో కలిసి రాష్ట్రాన్ని దేశంలోనే అత్యున్నత స్థానంలో నిలపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ల పై పున: పరిశీలించాలి



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 2)

ఎస్సి,ఎస్టీ రిజర్వేషన్ల పై సుప్రీం కోర్టు ఇచ్చిన వర్గీకరణ క్రిమిలేయర్ తీర్పును గౌరవ సుప్రీంకోర్టు పునః పరిశీలించి రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 22వ తేదీ ఆదివారం,సాయంత్రం 4గంటలకు ఒంగోలు అంబేద్కర్ ఓపెన్ ఆడిటోరియంలో జరిగే ఉమ్మడి ప్రకాశం జిల్లా సభను జయప్రదం చేయాలని కోరుతూ మాలలను చైతన్యం కలిగించే కార్యక్రమంలో భాగంగామాల యువసేన వ్యవస్థాపకులు, దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు సోమవారం సింగరాయకొండ వచ్చిన సందర్భంగా సింగరాయకొండ అంబేద్కర్ విగ్రహం దగ్గర కార్యక్రమ కరపత్రం సింగరాయకొండ అంబేద్కర్ విగ్రహ కమిటీ మండల చైర్మన్ పులగర కృష్ణయ్య అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ చప్పిడి వెంగళరావు, అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యరజర్ల ఉజ్వల్లు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు ఇచ్చిన వర్గీకరణ క్రిమిలేయర్ తీర్పు రాజ్యాంగములోని ఆర్టికల్ 341కు వ్యతిరేకమన్నారు. ఈ తీర్పు దేశ వ్యాప్త కోట్లాది మంది దళితుల మనోభావాలకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పు అని అన్నారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో మలమహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకటరావు రివ్యూ పిటీషన్ దాఖలు చేశారన్నారు. రివ్యూ పిటీషన్ నెంబరు. 35466/2024.గౌరవ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః పరిశీలించి రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 22న ఒంగోలులో నెల్లూరు బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ ఆడిటోరియంలో సభ జరుగుతుందన్నారు. ఈ సభలో మాల సంఘాల, దళిత సంఘాల జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. మాల ప్రజలు,అంబేద్కర్ వాదులు క్రిమిలెయర్ తీర్పును వతిరేకించే అభ్యుదయ వాదులు పాల్గొని భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో పాకల, సింగరాయకొండ అంబేద్కర్ యూత్ పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ శక్తి, చంద్రబాబు యుక్తిలతో రాష్ట్రంలో సుభిక్ష పాలన

## ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 2)

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శక్తి, ముఖ్యమంత్రి చంద్రబాబు యుక్తి రాష్ట్రంలో ప్రజలకు సుభిక్షమైన పాలన అందిస్తున్నారని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి , జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు పాల్గొని కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో నెలకొన్న రాక్షస పాలనను అంతమొందించటంలో పవన్ కళ్యాణ్ , నారా చంద్రబాబు నాయుడుకి అండగా నిలబడి రాష్ట్రంలో ఎన్డీయే కూటమిని అధికారంలోకి తీసుకొచ్చారని, రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్‌కి గిద్దలూరు నియోజకవర్గ ప్రజలందరి తరుపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జడ్పీటీసీ బుడతా మధుసూదన్, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేశా వలి, బీజేపీ నాయకులు జేవి నారాయణ, పిడతల రమేష్ రెడ్డి, జనసేన నాయకులు లంకా నరసింహా రావు, ఉదయగిరి మల్లిఖార్జునరావు, మరియు గిద్దలూరు పట్టణ కౌన్సిలర్లు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ విగ్రహానికి నివాళులు









**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 2)**

నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమానికి మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ,మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డితో కలిసి.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఎవరు ఊహించని విధంగా ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి సంక్షేమ కార్యక్రమాలు వైయస్సార్ చేపట్టారన్నారు. ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ 82 సాగునీటి ప్రాజెక్టులు 104 108 వంటి మహోన్నతమైన కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. రెండోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత డాక్టర్ వైఎస్ఆర్ తనకు ఎందుకు తక్కువ సీట్లు వచ్చాయి అనే విషయాన్ని ప్రజల్లోకి వెళ్లి తెలుసుకునేందుకు కోసం రచ్చబండ కార్యక్రమాన్ని తలపెట్టారన్నారు. అందులో భాగంగానే ఉదయగిరి నియోజకవర్గం దుత్తలూరు మండలంలోని ఓ చిన్న గ్రామానికి రావాల్సి ఉందన్నారు. ఆ క్రమంలోనే దురదృష్టవశాత్తు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే అన్నారు. రాజకీయాల్లో ప్రజాపాలకులుగా ఉండాలంటే ఎవరైనా సరే దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. చిన్న నాయకుల దగ్గర నుంచి పెద్ద నేతల వరకు అందరూ వైయస్సార్ నడిచిన మార్గంలో నడిచినట్లయితే తప్పనిసరిగా అందరం విజయవంతం అవుతాం అన్నారు. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల వలన సునామీ లాగా కొట్టుకుపోవడం వీటన్నిటికీ గల కారణాలను విశ్లేషించుకుంటామని"తప్పులేమన్నా ఉంటే సరి చేసుకుంటామన్నారు. ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఉజ్వల భవిష్యత్తు ఉందని మరో 30 సంవత్సరాల రాజకీయ జీవితం ఉందన్నారు. కాబట్టి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలంతా ధైర్యంగా ఉండాలని హితవు పలికారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆజ్యుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని చెప్పారు. రాష్ట్ర చరిత్రలో వైయస్సార్ పరిపాలన ఒక సువర్ణ అధ్యాయం అన్నారు. విద్య వైద్యం వ్యవసాయం ప్రధాన రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు ఉచిత విద్యుత్ ఇవ్వడం సాగునీటి ప్రాజెక్టులు ఇలా ఎన్నో కార్యక్రమాలకు నాంది పలికారన్నారు. సంఘం నెల్లూరు బ్యారేజీలకు వైఎస్ఆర్ శంకుస్థాపన చేశారన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం వాటిని పూర్తిచేసిన దాఖలాలు లేవన్నారు.. వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన చొరవతో సంఘం నెల్లూరు బ్యారేజీలు ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజానీకానికి అంకితం చేయడం జరిగిందన్నారు. ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న నేతల పేర్లు రెండు బ్యారేజీలకు పెడితే ఈరోజు చంద్రబాబు ఆ పేర్లను తొలగించే ఘనకార్యం తప్ప పురోగతిగాని అభివృద్ధి లాంటిది ఏమీ లేదన్నారు. కాబట్టి విలువలు విశ్వసనీయతకు పెద్దపీట వేసిన మహానేత డాక్టర్ వైఎస్ఆర్ అని జిల్లా అభివృద్ధిలో అడుగడుగునా ఆ మహనీయుడుని గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదే పందా లో కొనసాగుతూ ఈరోజు ఓటమికైన సిద్ధపడ్డాడే తప్ప లేనిపోని హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేయడానికి సిద్ధపడలేదన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైయస్సార్ పై ఉన్న ప్రేమతో ఆయనకు నివాళులర్పించడానికి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు విచ్చేయడం చాలా సంతోషకరమన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మండలాల్లోనూ వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన పాలనతో ఆ యన ఈ రాష్ట్రంలోనే కాదు భారతదేశ వ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. ప్రజలు ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఊరు వాడలో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యం, సంక్షేమం, వ్యవసాయం నాలుగు రంగాలను సమపాలల్లో అభివృద్ధి చేసి ఈ రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచిన ఏకైక ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ప్రస్తుతం రాజశేఖర్ రెడ్డి బాటిలో నడుస్తూ ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు, విద్య వైద్యం, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేశారని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పేదలకు దుస్తులు పంపిణీ , రక్తదాన శిబిరం లాంటి సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయా డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు హంజ హుస్సైనీ , జిల్లా అనుబంధ విభాగాల అద్యక్షులు మొయిళ్ల గౌరి, మంగలపూడి శ్రీకాంత్ రెడ్డి, మురళీధర్ రెడ్డి , లక్కు స్వరాజ్ , పార్టీ కార్పొరేటర్లు , మండల కన్వీనర్లు , జిల్లా కమిటీ సభ్యులు , ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైయస్సార్ సేవలు మరువలేనివి కామూరి రమణారెడ్డి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 2)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని గిద్దలూరు నియోజకవర్గ వైసిపి నాయకులు కామూరి రమణారెడ్డి తెలిపారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ వర్ధంతి సందర్భంగా కొమరోలులోని రాజన్న భోజనశాలలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామూరి రమణారెడ్డి, ఎంపీపీ కామూరి అమూల్య, వైసిపి నాయకులు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అక్కిపుల్లారెడ్డి ఎంపీటీసీ సభ్యులు కామూరి శ్రీనివాసులు రెడ్డి, కాసా రామలక్ష్మి, గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి, వైసిపి నాయకులు రామ్ నారాయణ రెడ్డి, వాసుదేవ రెడ్డి, వీరంరెడ్డి మోహన్ రెడ్డి, చల్లగులుసుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 36 కిలోల వానపాములు, రక్తపురుగుల స్వాధీనం





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 2)**

ఉలవపాడు మండల కేంద్రమైన ఉలవపాడు జాతీయ రహదారిపై సమాచారం మేరకు ఉలవపాడు ఎస్ఐ కె. అంకమ్మ తమ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీలు చేస్తూ సోమవారం మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాల సమయంలో ఉలవపాడు జాతీయ రహదారిపై సూళ్లూరుపేట నుండి ఒంగోలు వైపు వెళ్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు ఏపీ 26బీడీ6914 ఉలవపాడు దగ్గర ఆపి తనిఖీ చేశారు. 36 కిలోల రక్తపు పురుగు, వానపాములు ఉన్నట్లు ఎస్ఐ గుర్తించారు. పులికట్ సరస్సు నుంచి రొయ్యల హేచరీలకు రవాణా చేస్తోంది. ఇది జీవవైవిధ్య చట్టం 2002లోని సెక్షన్ 58, 55(2) ప్రకారం నేరం. తగిన ప్రక్రియ తర్వాత మేము అటవీ శాఖకు చెందిన సూళ్లూరుపేట ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ టీ.నర్సింహారావుకి అప్పగించి రసీదు తీసుకున్నారు. ఈ తనిఖీలు నిర్వహించడానికి ఉలవపాడు ఎస్ఐ కె.అంకమ్మ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎం నల్లారిని సన్మానించిన బీజేపీ నేతలు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 2)**

బీజేపీ నాయకులు మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని, కలికిరి భారతీయ జనతా పార్టీ ఆఫీస్‌లో మర్యాద పూర్వకంగా పుంగనూరు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మధన్ మోహన్, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్‌లు కలిశారు. ఈ సందర్భంగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నల్లారి మాట్లాడుతూ రాష్ట్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.

## మహిళలపై అత్యాచారాలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలి

### సిపిఐ డిమాండ్




**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, సెప్టెంబర్ 2)**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వరదయ్యపాలెం మండల కమిటీ సమావేశం సోమవారం కాతారి తరుణ్ కుమార్ అధ్యక్షతన వరదయ్యపాలెం మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉదారవాద రాజకీయ విధానాల వల్ల మహిళలపై అత్యాచారాలు దౌర్జన్యాలు హత్యలు ఎక్కువయ్యాయని మహిళలకు రక్షణ కరువైందని మహిళలపై అవాంఛనీయ ఘటనలకు పాల్పడుతున్న వారిపై కఠినచర్యలు తీసుకొని శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సామాజిక సాంఘిక ఆర్థిక సమస్యలకు రాజకీయ జోక్యం పాలకులు ఉదార వైఖరి వల్ల సభ్య సమాజం తలదించుకునే విధంగా మహిళలపై ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. ఇటీవల షతీష్ గడ్ రాష్ట్రంలో జాతుల గొడవల పేరుతో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించడం క్రూరంగా హింసించడం మనం చూసామని అలాగే పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో అర్జీ కర్ వైద్య కళాశాలలో జూనియర్ వైద్యురాలపై అత్యాచారం ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల స్థానపు గదులలో రహస్య కెమెరాలు పెట్టే యువతులను ఫోటోలు తీశారని ఇలాంటి ఘటనలు జరగడానికి యువత గంజాయి,కోకిన్ విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు ఇలాంటివన్నీ రాజ్ యువత సామాజిక స్పృహ కోల్పోయే విధంగా చేస్తున్నాయని చిన్నిరాజ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాతారి తరుణ్ కుమార్, కృష్ణమూర్తి,వెంకటేష్ యువజన విద్యార్థి సంఘ నాయకులు నాగార్జున, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ వర్ధంతికి ఘన నివాళి

- భారీ సంఖ్యలో తరలివచ్చిన వైసిపి శ్రేణులు
- ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి
- 1500 మందికి అన్నదాన కార్యక్రమం
- 500 పేద మహిళలకు చీరల పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 2)**

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు ,సర్పంచులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెక్పోస్ట్ వద్ద గల వైయస్సార్ విగ్రహానికి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజలకు అందించారని అన్నారు. అలానే వారి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో వాటి కొనసాగింపుగా మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు జగన్మోహన్ రెడ్డి అందించారని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను తుంగలో తొక్కిందని అన్నారు జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను రెట్టింపుగా ఇస్తామని ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. 2029 ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కనిగిరి నియోజకవర్గం లోను వైసీపీ శ్రేణులు అందరూ కలిసికట్టుగా పనిచేసే కనిగిరి నియోజకవర్గం లో వైసీపీని విజయపథంలో నడిపి విజయాన్ని జగనన్నకు కానుక ఇవ్వాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా వైసీపీ నాయకులు శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్లు రాచపూడి మాణిక్యాలరావు, పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జడ్పిటిసిలు గుంటక తిరుపత రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, మడతల కస్తూరి రెడ్డి,లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు సరితా రెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు,ఎస్టీ సెల్ కనిగిరి నియోజకవర్గ నాయకులు కటికల వెంకటరత్నం, సింగిల్ విండో మాజీ చైర్మన్లు సూరసాని మోహన్ రెడ్డి, కాకర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, సర్పంచులు గోన జేమ్స్ గోవిందరెడ్డి, స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరాం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొర్రా రెడ్డి, యక్కండి శ్రీనివాసులు, ఆదినారాయణ రెడ్డి, ఎస్సీ నాయకులు గురు ప్రసాద్,సురసాని లక్ష్మీనరసారెడ్డి, గొబ్బెల్ల శ్రీను ఎంపీటీసీ నాగేశ్వరరావు, సర్పంచి తాతపూడి సురేష్ ఎస్సీ నాయకులు తాతపూడి నాని, సేవాదళ్ నాయకులు శ్రీహరి రెడ్డి, సీనియర్ నాయకులు సిద్ధారెడ్డి ,భాస్కర్ రెడ్డి, ఏ.టీ.ఆర్,మహిళా నాయకులు నాగమణి, నాగూర్బి, షకీలా, భారతి,సుస్మిత, తదితరులు పాల్గొన్నారు.



# రూరల్‌లో వైఎస్సార్‌కు ఘననివాళి

## కరెంట్ ఆఫీస్ సెంటర్లో వైయస్సార్ కు విగ్రహానికి ఘన నివాళులు
## ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహణ
## భారీగా తరలివచ్చిన రూరల్ వైస్సార్సీపీ శ్రేణులు







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 2)**

దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సారధ్యంలో నెల్లూరు నగరంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్లోని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద సోమవారం నిర్వహించిన వైఎస్ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించే కార్యక్రమాన్నికి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అతిథిగా హాజరై దివంగత మహానేత డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రూరల్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు , అభిమానులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. డాక్టర్ వైఎస్ఆర్‌కు నివాళులర్పించిన అనంతరం జోహార్ జోహార్, వైయస్ఆర్ అమరహే అమరహే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అనే నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. దివంగత వైయస్సార్ వర్ధంతి సందర్భంగా నెల్లూరు విజయ డెయిరీచైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మీడియాతో మాట్లాడుతూ అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను శాశ్వతంగా నిలిపిన దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. డాక్టర్ వైయస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో దేవుడయ్యాడని విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి వ్యాఖ్యానించారు. మహానేత వర్ధంతి కార్యక్రమానికి రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు పెద్ద ఎత్తున తరలివచ్చిన రూరల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి తెలిపారు. అనంతరం జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నెల్లూరు రూరల్ వైసీపీ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళు లర్పించారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళులర్పించే కార్యక్రమంలో, పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి , జిల్లా మహిళా అధ్యక్షురాలు మోయల్ల గౌరీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బట్టలు పంపిణీ, రక్తదాన శిబిరం సేవా, సర్వమత ప్రార్థనలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, పాశం శ్రీనివాస్, పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, లంక రాం శివారెడ్డి, బట్టేపాటి నరేంద్రరెడ్డి, మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, మోయుల్ల సురేష్ రెడ్డి, పాలకీర్తి రవికుమార్, సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, ఏసునాయుడు, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, ఉడతా మురళి యాదవ్, కొండా సాయిరెడ్డి, షేక్ బాబు, అయిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, చల్లా మస్తాన్ రెడ్డి, శ్రీధర్ నాయుడు, షేక్ నవాబ్ జాన్, సిహెచ్ సూరిబాబు, వరాల లక్ష్మీనారాయణ, ఆదిరెడ్డి, స్వర్ణ ప్రసాద్, పాశం తిరుపతి, చంద్రమౌళి, తాడిపత్రి వెంకటేశ్వర్లు, నారాయణ రెడ్డి, షేక్ జాకీర్, అక్కి చంద్రారెడ్డి, దాసరి రాజేష్, షేక్ ఖలీల్, ఏం బాబు, షేక్ కరీం, షేక్ అలీం, రామయ్య, షేక్ రసూల్, బీ ప్రదీప్ కుమార్ రెడ్డి, షేక్ అల్లా బక్షు, పాశం వెంకటేశ్వర్లు, అశోక్ దాస్, అమర్నాథ్, ఖాదర్ మస్తాన్, పఠాన్ అస్లాంఖాన్, మదన్, సాజిద్, మహిళ నాయకులు షేక్ బషీరా, ఎన్ శారద, గుడి కుమారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉలవపాడులో ఘనంగా జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 2):**

మండల కేంద్రమైన ఉలవపాడు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఉలవపాడు మండలం జనసేన నాయకులు వక్కలగడ్డ అయ్యప్ప ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవల్ల భాస్కర్ చేత బర్తడే కేక్ కటింగ్ చేయించడం జరిగింది. అనంతరం కూటమి నాయకుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 20 మంది కూటమి సభ్యులు పవన్ కళ్యాణ్ అభిమానులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు అయినటువంటి వి.అయ్యప్ప షేక్ మహబూబ్ బాషా సుమన్ బాలచంద్ర సురేష్ హేమంత్ , గుడ్లూరు జనసైనికులు అయినటువంటి మూలగిరి శ్రీనివాస్ అనిమిశెట్టి మాధవరావు, ఆత్మకూరు సుధాకర్, మరియు టిడిపి నాయకులు అయినటువంటి పొన్నూరు ఆంజనేయులు, బాపనపల్లి సుబ్రహ్మణ్యం, బాపనపల్లి పవన్ కుమార్, ఆర్. శివకుమార్ పి. కొండప నాయుడు దివ్యనందగుప్త టౌన్ పార్టీ అధ్యక్షుడు ఏ. వాసు, మాజీ సర్పంచి డి .కోటేశ్వరరావు, మండల తెలుగు యువత నాయకులు టి. మాల్యాద్రి బి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిన్ను మరువము రాజశేఖరా..






**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, సెప్టెంబర్ 2)**

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు పుల్లలచెరువు మండలంలో సోమవారం అత్యంత ఘనంగా జరిగాయి. వైసీపీ మండల నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో రాష్ట్ర వైయస్సార్ సిపి కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి మండల పరిషత్ అధ్యక్షులు కందుల వెంకటయ్య, ఎంపీటీసీ లింగంగుంట్ల రాములు, సర్పంచులు కోటిరెడ్డి,సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కొర్లకుంట రఘు,రమణారెడ్డి, సచివాలయం కన్వీనర్ వెంకటేశ్వర్లు,నక్కా గంగురాజు, మాజీ కో ఆప్షన్ సభ్యులు యూసబ్ సాహెబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ ఓ ప్రభంజనం అన్నారు. రాజశేఖర్ రెడ్డి నవ్వులో స్వచ్ఛత, పిలుపులో ఆత్మీయతలు వుంటాయని కొనియాడారు. మాట తప్పని, మడమ తిప్పని గుణంతో వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. అంతటి మహానేతను కోల్పోయి 15 ఏళ్లు గడిచిపోయాయని అయితే ఆ జ్ఞాపకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చెరిగిపోలేదన్నారు. ఆయన తనయుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ఉజ్వలంగా వెలుగొందిందన్నారు. దీనికి ముందు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్
## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 69 ఫిర్యాదులు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు సెప్టెంబర్ 3)**

ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కారించేందుకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంను ఎస్పీ ఏ ఆర్ దామోదర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి రాత పూర్వక ఫిర్యాదులు, వినతులను స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో విచారించి నిర్ణీత గడువులోపు పరిష్కరిస్తామని ఎస్పీ వారికి భరోసా కల్పించారు. అందిన ఫిర్యాదులపై ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆయా ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోని భాధితులకు న్యాయం అందించాలని, ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో పరిష్కారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ, ఆర్థిక తగాదాలు, కుటుంబ సమస్యలు, అత్తరింటి వేదింపులు, జాబ్ మోసాలు మొదలగు ఫిర్యాదులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో వచ్చిన

**ఫిర్యాదుల్లో కొన్ని...**

తాళ్లూరు మండలానికి చెందిన ఒక వ్యక్తి , మరో ఐదుగురు వ్యక్తులు తక్కువ ధరకు ట్రాక్టర్లు ఇప్పిస్తామని చెప్పి ఫిర్యాది, చాలా మంది వద్ద ఒక సంవత్సరము క్రితం రూ.2,50,000 తీసుకొని ట్రాక్టర్‌లను ఇప్పించకపోగా డబ్బులు అడుగుతుంటే బెదిరిస్తున్నారని ముండ్లమూరు మండలానికి చెందిన బాధితులు ఫిర్యాదు చేశారు. తన కుమారుడికి ఏపీఎస్ఆర్టీసీలో పర్మినెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తన వద్ద నుండి రూ.3,50,000 తీసుకుని పర్మినెంట్ ఉద్యోగం ఇప్పంచకుండా ఎప్పుడు తీసేస్తారో తెలియని తాత్కాలిక ఉద్యోగం ఇప్పించి మోసం చేసాడని, ఇచ్చిన డబ్బులు అడుగుతుంటే బెదిరిస్తున్నాడని బేస్తవారిపేట మండలానికి చెందిన ఒక మహిళా ఫిర్యాదు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్.వి శ్రీధర్ రావు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు తాలూకా సీఐ కె.అజయ్ కుమార్, ప్యానెల్ అడ్వొకేట్ బివి శివరామకృష్ణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అన్నా నివాళి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 2)**

స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి మాజీ ఎమ్మెల్యే,నియోజక వర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సి హెచ్.బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఎస్ కె ఇస్మాయిల్, కౌన్సిలర్స్ డాక్టర్ కనక దుర్గ, దారివేముల హర్షిత బాబి, బుస్సెట్టి నాగేశ్వర రావు, ముంగమూరి శ్రీనివాసులు, కస్సెట్టి నగేష్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీమవరంలో వైఎస్ఆర్ వర్ధంతి



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 2)**

మండల పరిధిలోని భీమవరం గ్రామంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమనులు పాల్గొన్నారు. అనంతరం ఆల్పాహార విందును స్వీకరించారు.

# ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, రాచర్ల, సెప్టెంబర్ 2)**




ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన అధినేత, కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు రాచర్ల జనసేన పార్టీ మండలాధ్యక్షుడు పుట్టా బాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం అనుముల పల్లె జంక్షన్లో డప్పులు, బాణసంచాలు పేల్చి భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గిద్దలూరు నియోజక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, జనసేన గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జ్ బెల్లంకొండ సాయి బాబు పాల్గొన్నారు. మొదటగా బైక్ ర్యాలీతో అతిధులకు స్వాగతం పలికారు. అనంతరం స్వర్గీయ వంగవీటి మోహనరంగ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులర్పించారు. నిర్వహకులు ఏర్పాటు చేసిన 53 కేజీల భారీ కేకును ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కట్ చేసి పవన్ కళ్యాణ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశభక్తులైన భగత్ సింగ్ లోని ఆవేశం, చెగువేరా లోని ఆలోచనల కలగలిపిన రూపమే పవన్ కళ్యాణ్ అని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ నాయకుడు కటిక యోగానంద్, బిజెపి నాయకులు ఆకుల నాగేశ్వరుడు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీలకు చెందిన నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు. సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# కోవూరును క్యాన్సర్ రహితంగా మారుద్దాం

## క్యాన్సర్ భయపడాల్సిన అవసరం లేదు
## క్యాన్సర్ అంటు వ్యాధి కాదు
## క్యాన్సర్‌కు చికిత్స ఉంది
## క్యాన్సర్ భూతాన్ని కోవూరు నుంచి తరిమేద్దాం
## విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు
## ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 2)**

నెల్లూరు నగర శివార్లలోని విపిఆర్ కన్ వెన్షన్లో వేమిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఆషా వర్కర్లు , ఆరోగ్య కార్యకర్తలకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోవూరు నియోజకవర్గ పరిధిలోని దాదాపు అయిదు వందలకు పైగా ఆషా వర్కర్లు , ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ వ్యాధి నూటికి నూరు శాతం నయం అవుతుందాన్నారు. క్యాన్సర్ గురించి ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలందించే ఆషా వర్కర్లు మరియు ఆరోగ్య కార్యకర్తలు చొరవ తీసుకొని గ్రామీణ ప్రాంత మహిళలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఇటీవల తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్ కు యిచ్చిన క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ యూనిట్ ద్వారా ఈ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి




ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఎక్కువగా మహిళలే క్యాన్సర్ బారిన పడుతుంటారని తెలిపారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా చాలా మంది అడ్వాన్స్ స్టేజ్ క్యాన్సర్ బాధిత మహిళల దయనీయ పరిస్థితి చూసాక కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించుకున్నా నన్నారు. ఓ మహిళగా తన విజయం కోసం పాటు పడిన మహిళలకు ఆదుకోవాలన్న మానవతా ధృక్పధంతో ఈ కార్యక్రమం తలపెట్టానన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా తాము స్విమ్స్ హాస్పిటల్‌కు యిచ్చిన బస్సులో బ్రెస్ట్ క్యాన్సర్, న్యూట్రస్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్‌కు సంబంధించిన ఉచిత పరీక్షలు నిర్వహిస్తామన్నారు. నలభై అయిదు రోజుల పాటు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించే పింక్ బస్సు గ్రామాల్లో పర్యటిస్తుందని ఈ సౌకర్యాన్ని కోవూరు నియోజకవర్గ సోదరీమణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి స్విమ్స్ కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లలిత్, డాక్టర్ చంద్ర భాను, డాక్టర్ పద్మావతి, డాక్టర్ హేమలత డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ బ్రిజిత డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ,బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్వారి భవన నిర్మాణ తాపీ మేస్త్రీ కృతజ్ఞతా స్తుతి కూడిక విజయవంతం

### అధ్యక్షులు గురిజాల రాజు





**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, సెప్టెంబర్ 2)**

మండల కేంద్రమైన మద్రిపూడిలో దేవుని ఆశీర్వాదంతో కల్వరి భవన నిర్మాణ తాపీ మేస్త్రీల కృతజ్ఞతా స్తుతి కూడిక విజయవంతం అయిందని ఆ సంఘం అధ్యక్షులు గురజాల రాజు అన్నారు. ఆదివారం భవన కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన కూడికకు యూనియన్ నాయకులు,కార్యవర్గ సభ్యులు, సలహాదారులు, సంఘస్తులు, గ్రామ పెద్దలు, సహకారం అభినందనీయం అన్నారు. వాతావరణం పరిస్థితులు అనుకూలంగా లేకపోయినప్పటికీ దేవుని కార్యము గనుక దైవజనులు ప్రార్థనతో ఈ కార్యం ఘనంగా జరిగిందన్నారు. ఉపాధ్యక్షులు గురిజాల సురేష్ ప్రసంగిస్తూ తాపీ పనులు నిమిత్తం అనేక రాష్ట్రాలకు వలస వెళ్లి సంవత్సరం కాలమంతా ఎంతో చెమటోర్చి కష్టపడి సెప్టెంబర్ ఒకటో తేదీన జరిగే ఈ కార్యం కోసం ఎదురు చూస్తున్నామని కొనియాడారు. ఉప కార్యదర్శి కోంద్రు యిర్మియ మాట్లాడుతూ వాతావరణ మార్పుతో ఒకపక్క వర్షం కురుస్తున్న దేవుని సంకల్పంతో మా పట్టుదలతో ఈ కార్యక్రమం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం ఒకటో తేదీ జరుపుకోవడం ప్రధాన ఉద్దేశం అన్నారు. ముఖ్య సలహాదారుడు గురజాల పోలయ్య మాట్లాడుతూ 2014 సంవత్సరంలో నేను బాబురావు మన కాలనీలో బేల్దారు మేస్త్రీల కుటుంబాలతో చర్చించి ఏదో ఒక మంచి కార్యము చేద్దామని అనుకున్నామని ఆనాడు ఆ మాటే ఈ రోజు వరకు ఈ కార్యక్రమాన్ని జరిపించిందని అందుకు భవన కార్మికుల సంఘ నాయకులకు గ్రామస్తులకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు అన్నారు. మరొక సలహాదారుడు గురిజాల బాబురావు ప్రసంగిస్తూ భవన కార్మికుల సంఘం ఏర్పాటుకు ఆనాడు దేవుని సంకల్పమే 12 సంవత్సరాల పాటు కొనసాగుతుందని తెలిపారు.

కార్యవర్గ సభ్యులు సభ అధ్యక్షులు గురిజాల జాన్సన్ మాట్లాడుతూ మాకు సలహాదారులుగా ఉంటూన్న బాబురావు పోలయ్యలకు ఆనాడు ఆ ఇద్దరికి వచ్చిన ఆలోచనే ఈ భవన కార్మికుల సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామ పెద్ద మరొక సలహాదారుడు కరెంట్ డిపార్ట్మెంట్ ఉద్యోగి గురిజాల జార్జ్ మాట్లాడుతూ భవన కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలను అందరికి ఉపయోగపడేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో భవన కార్మిక సంఘం నాయకులు, కార్యవర్గ సభ్యులు, తాపీ మేస్త్రుల కుటుంబాల సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ వలన వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 2)**

జిల్లాలో తుఫాన్, వరద, ప్రకృతి వైపరీత్యాల వలన డయేరియా,డెంగీ, మలేరియా వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు అధికారులు వివరించారు. కాచి చల్లార్చిన నీరు లేదా క్లోరిన్ కలిపిన నీటిని మాత్రమే తాగటానికి ఉపయోగించాలన్నారు. భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత సబ్బును ఉపయోగించి చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈగల వాలిన ఆహార పదార్థాలు, చెడిపోయిన ఆహార పదార్థాలు గాని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, పానీయలు గానీ, పాడైన చెడిపోయిన కూరగాయలు, పండ్లు, చేపలు, మాంసము తినరాదన్నారు. మలవిసర్జనకు తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్లు లేదా సామాజిక మరుగుదొడ్లు మాత్రమే వినియోగించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెడిపోయిన ఆహార పదార్థాలు గానీ చెత్త చెదారాన్ని పార వేయరాదని తెలియజేశారు. అప్పుడే వండిన ఆహార పదార్థాల్ని, తాజా ఆహారాన్ని మాత్రమే వినియోగించాలని తెలియజేశారు. వండిన ఆహార పదార్థాలపైన,మంచినీటి గిన్నెలు పైన మూతలు తప్పనిసరిగా ఉపయోగించవలసిందిగా కోరుతున్నారు. ఇంటి లోపల ఇంటి బయట పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిందిగా తెలిపారు. ఎవరైనా అనారోగ్యాన్ని గురైనట్లయితే సమీపంలోని వైద్య ఆరోగ్య సిబ్బందిని, ప్రాథమిక లేదా పట్టణ ఆరోగ్య కేంద్రాన్నిసందర్శించి వెంటనే వైద్య సహాయాన్ని పొందవలసిందిగా తెలియజేయుచున్నారు . ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా అందుబాటులో ఉన్న వైద్య ఆరోగ్య సేవలను వినియోగించు కోవలసిందిగా కోరారు.

1 లేక 4 సార్లు నీళ్లతో కూడిన విరేచనమైతే ఆలస్యం చేయకుండా వెంటనే సమీపములోని ప్రాథమిక లేక పట్టణ ఆరోగ్య కేంద్రములోని వైద్యున్ని సంప్రదించి చికిత్స పొందాలన్నారు. ఒకవేళ వాంతులు, నీళ్ళ విరేచనాలు అవుతున్నట్లయితే వెంటనే ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించాలి. ఇంటిలో గంజి, పలుచని మజ్జిగ, పప్పునీరు, టెంకాయ నీళ్ళు మొదలగునవి తాగించాలన్నారు. మరిన్ని వివరాలకు మీ సమీపంలోని ఆశా కార్యకర్తనుగానీ, ఆరోగ్యకార్యకర్తనుగాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రములోగాని సంప్రదించాలని కోరారు. అత్యవసరమైన ఎడల 108 అంబులెన్స్ సర్వీసుకు ఫోన్ చేసి సత్వర చికిత్సను పొందాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇన్ చార్జి అధికారిణి డా.పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు.

## బలహీనంగా ఉన్న చెరువులు, కాలువ కట్టలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 2)**

జిల్లాలో బలహీనంగా ఉన్న చెరువులు, కాలువ కట్టలకు వెంటనే మరమ్మత్తులు చేసి, భారీ వర్షాలు, వరదలు సంభవిస్తే ధీటుగా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, మ్యూటేషన్లు, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఎటువంటి ఆధారాలు లేని ఎస్టీలకు బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డుల మంజూరు, ఉపాధిహామీ పనిదినాల పెంపు, మొదలైన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఆయకట్టుకు సంబంధించిన స్థానికతను నిర్ధారించేందుకు మండల స్థాయి తహసిల్దార్, ఇరిగేషన్ ఏ ఇ, వ్యవసాయ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సంబంధిత రికార్డులను పరిశీలించి పాత ఆయకట్టును తొలగించడం, కొత్తగా వచ్చిన దానిని జమ చేయడం తదితర పనులు పూర్తి చేసి పూర్తిస్థాయి నివేదిక తయారు చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం ఇతర జిల్లాల్లో సంభవించిన వరదలను దృష్టిలో పెట్టుకొని, జిల్లాలో బలహీనంగా ఉన్న చెరువులు, కాలువ కట్టలకు వెంటనే మరమ్మత్తులు చేసి, భారీ వర్షాలు, వరదలు సంభవిస్తే ధీటుగా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలోని ఏదైనా ప్రాంతంలో డ్యామేజీలు గాని ఇతరత్రా ఏదైనా సంభవిస్తే, వెంటనే సంబంధిత మండల తహసిల్దార్లు జిల్లా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కు తెలియపరచాలన్నారు. అందరు అధికారులు క్రియాశీలకంగా పని చేస్తూ ఎక్కడా మానవ నష్టం సంభవించకుండా చూడాలన్నారు. హౌసింగ్ కు సంబంధించి స్టేజ్ కన్వర్షన్లకు కృషి చేయాలన్నారు. రెవెన్యూలో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ల మంజూరు, మ్యూటేషన్ ట్రాన్సాక్షన్లపై తహశీల్దార్లు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఎటువంటి కారణాలు లేకుండా అప్లికేషన్లు తిరస్కరణ చేయవద్దన్నారు. రీఓపెన్ చేసిన అర్జీలను నిశితంగా పరిశీలించి అవసరమైన సందర్భంలో ఆయా అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామ పంచాయతీల్లో కొత్తగా రిజిస్ట్రేషన్ చేసిన డ్రైనేజీ పనులను వెంటనే శుభ్రపరచాలన్నారు. పంచాయతీల్లో ఓహెచ్‌ఆర్ ట్యాంకులను శుభ్రపరచడం, జంగిల్ క్లియరెన్స్, చెత్త సేకరణ కార్యక్రమాల పట్ల నిర్లక్ష్య%శీ% వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా వున్న ఎస్టీలకు బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులను ఇప్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఎంపిడివోలకు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ద్వారా ఆధార్‌కార్డు లేని ఎస్టీల జాబితాలు పంపినట్లు చెప్పారు. ఈ మేరకు నాన్ అవైలబుల్ సర్టిఫికెటు, అఫిడవిట్ తయారుచేసి దరఖాస్తు చేయించాలన్నారు. అదేవిధంగా ఉపాధిహామీ పనిదినాలను బాగా పెంచాలని, హౌసింగ్ పథకంలో ఉపాధి హామీని చేపడితే రెండు విధాలుగా లబ్ది చేకూరుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్ఓ లవన్న , జడ్పి సిఇవో కన్నమనాయుడు, డ్వామా పిడి శ్రీనివాసులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమోహన్, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, హౌసింగ్ పిడి దయాకర్, ఐటిడిఎ పివో పరిమళ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘర్ ఉత్సవం వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 2)**

మండల పరిధిలోని కరేడు భారత్ పెట్రోలియం కంపెనీలో సోమవారం ఆపరేటర్ జి.నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఘర్ ఉత్సవం వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా ఉచిత మెడికల్ క్యాంపు మరియు ఆటల పోటీలైన వాలీబాల్, క్రికెట్, చెస్, క్యారమ్స్ ఆడించడం జరిగింది. మెడికల్ క్యాంపులో భాగంగా లారీ డ్రైవర్లకు కస్టమర్లకు స్టాఫ్‌కు డాక్టర్ రమేష్ చేత ఉచిత మెడికల్ టెస్టులు చేయించి ఉచిత మందులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ ఆపరేటర్ జీ.నాగేశ్వరావు, కోఆర్డినేటర్ వి వంశీకృష్ణ, స్టాఫ్, డ్రైవర్లు, కస్టమర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలి

### ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్





**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 2)**

మండలంలోని ఎస్ కొత్తపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం నీటిగుంతలో పడి ముగ్గురు విద్యార్థులు మృతి చూడడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మార్కాపురం జిల్లా వైద్యశాలలో ఆ మృతదేహాలను సోమవారం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే జిల్లా అధికారి హార్టికల్చర్ అధికారులతో మాట్లాడి ఫారం ఫండ్స్ సంబంధించిన నియోజకవర్గ స్థాయి నీటి కుంటలకు సంబంధించి సమాచారం తెలుసుకొని అనంతరం నీటికుంటల అన్నింటికీ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, జడ్పిటిసి చలమారెడ్డి, మండల నాయకులు సేనా రెడ్డి, సర్పంచి శివ కృష్ణారెడ్డి, సర్పంచులు ప్రజాప్రతినిధులు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### నెల్లూరు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 155 ఫిర్యాదులు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 2)**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను నెల్లూరు జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఆదేశించారు. ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ జి. కృష్ణ కాంత్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా యస్.పి మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 155 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు టౌన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, రూరల్ డీఎస్పీ జి శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులురెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# తెలుగుదేశం పార్టీలో చేరికలు

కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 2)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొండ్లపూడి గ్రామ సర్పంచ్ ఏకొల్లు సుజాతమ్మ, దేవరపాలెం ఎంపిటిసి గోళ్ళ విజయభాస్కర్ తదితరులు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో వారికి టిడిపి కండువాలు వేసి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో నూతనంగా చేరుతున్న వారి గౌరవం తగ్గకుండా వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అలాగే తాను కష్ట కాలంలో అండగా ఉండి తన వెంట నడిచి ఎన్నికల్లో పనిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుంటానని ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలు, శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన పట్ల ప్రధానంగా దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో పొట్టేపాలెం టిడిపి నేత ఇందుపురు అచ్యుత శంకర్ రెడ్డి, దేవరపాలెం ఉపసర్పంచి శ్రీ వేదగిరి నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి , కొండ్లపూడి నేతలు విజయ్, చినబ్బాయి, సుధాకర్, నరసయ్య, జనార్ధన్, శీనయ్య, సుబ్రహ్మణ్యం, వేణు, వంశి, వెంకటేష్ రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

నిర్విరామంగా కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు

నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి ఆధ్వర్యంలో పండుగలా సంబరాలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 2)

ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన నగర పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచి నిర్విరామంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు ఆధ్వర్యంలో ఈ జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. ఉదయం 9 గంటలకే నగరంలోని ఏసీ నగర్ లో ఉన్న జనసేన నగర కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఉదయం 11 గంటలకు ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో ఉన్న చిరు వ్యాపారస్తులకు గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎండనక వాననక రోడ్లపై వ్యాపారాలు చేసుకుంటున్న వారి బాధలను తెలుసుకున్న జనసేన నేతలు గొడుగులు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అదేవిధంగా నవాబుపేట ఎఫ్ సిఐ కాలనీ వద్ద ఉన్న నుడా పార్కులో మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టారు. మొక్కలు నాటి వాటికి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా జనసేన నగర అధ్యక్షుడు సుజయ్ బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను వేడుకగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు.

# వైఎస్సార్ వర్ధంతికి ఘన నివాళి



భారీ సంఖ్యలో తరలివచ్చిన వైసీపీ శ్రేణులు

ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి

1500 మందికి అన్నదాన కార్యక్రమం

500 పేద మహిళలకు చీరల పంపిణీ





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 2)

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెక్పోస్ట్ వద్ద గల వైయస్సార్ విగ్రహానికి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజలకు అందించారని అన్నారు అలానే వారి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వాటి కొనసాగింపుగా మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు జగన్మోహన్ రెడ్డి అందించారని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను తుంగలో తొక్కిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను రెట్టింపుగా ఇస్తామని ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. 2029 ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు అందరూ కలిసికట్టుగా పనిచేసే కనిగిరి నియోజకవర్గంలో వైసీపీని విజయపథంలో నడిపి విజయాన్ని జగనన్నకు కానుక ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్లు రాచపూడి మాణిక్యాలరావు పి డి సి సి బ్యాంక్ మాజీ చైర్మన్ ప్రసాద్ రెడ్డి జడ్పిటిసిలు గుంటక తిరుపత రెడ్డి,చప్పిడి సుబ్బయ్య, మడతల కస్తూరి రెడ్డి,లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ లు సరితా రెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు,ఎస్టీ సెల్ కనిగిరి నియోజకవర్గ నాయకులు కటికల వెంకటరత్నం, సింగిల్ విండో మాజీ చైర్మన్లు సూరసాని మోహన్ రెడ్డి, కాకర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి సర్పంచులు గోన జేమ్స్ గోవిందరెడ్డి స్వర్ణ ఏడుకొండలు రెడ్డి సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి గట్ల విజయభాస్కర్ రెడ్డి మాజీ ఎంపీపీ గాయం బలరాం రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బొర్రా రెడ్డి యక్కంటి శ్రీనివాసులు, ఆదినారాయణ రెడ్డి ఎస్సీ నాయకులు గురు ప్రసాద్,సురసాని లక్ష్మీనరసారెడ్డి, గొబ్బెల్ల శ్రీను ఎంపీటీసీ నాగేశ్వరరావు, సర్పంచి తాతపూడి సురేష్ ఎస్సీ నాయకులు తాతపూడి నాని సేవాదళ్ నాయకులు శ్రీహరి రెడ్డి,సీనియర్ నాయకులు సిద్ధారెడ్డి ,భాస్కర్ రెడ్డి, ఏ.టీ.ఆర్,మహిళా నాయకులు నాగమణి, నాగూర్బి, షకీలా, భారతి,సుస్మిత, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కి ఘన నివాళి

భారీ సంఖ్యలో తరలివచ్చిన వైసిపి శ్రేణులు

ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు , సెప్టెంబర్ 2)

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా యరగొండపాల్లెం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామంలో వైయస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజలకు అందించారని అన్నారు. అలానే వారి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వాటి కొనసాగింపుగా మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు జగన్మోహన్ రెడ్డి అందించారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను తుంగలో తొక్కిందని అన్నారు జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను రెట్టింపుగా ఇస్తామని ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. 2029 ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నియోజకవర్గంలోను వైసీపీ శ్రేణులు అందరూ కలిసికట్టుగా పనిచేసే ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో వైసీపీని విజయపథంలో నడిపి విజయాన్ని జగనన్నకు కానుక ఇవ్వాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా వైసీపీ నాయకులు శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణారెడ్డి జెడ్పిటిసి చలమారెడ్డి, నాయకులు సేనా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆవులయ్య యాదవ్, ఆదిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు దినేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, కో-ఆప్షన్ నెంబర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





# అడుసుమల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 2)

ప్రకాశం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు జిల్లా జనసేన పార్టీ నాయకులు అడుసుమల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా ఒంగోలులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత సుజాతనగర్ 10వ లైన్ నందు క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్రమొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో వినాయక చవితిని పురస్కరించుకొని 38వ డివిజన్ నందు పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం మట్టి వినాయకులను ప్రజలకు అందజేయడం మొక్కలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు (సంతపేట) భారీ ఎత్తున మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం బదిరుల ఆశ్రమ పాఠశాల నందు విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం కేక్ కటింగ్ విద్యార్థులకు అవసరమైన బుక్స్, పెన్నులు జామెంట్రీ మొదలైన వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు జిల్లా జనసేన పార్టీ నాయకులు అడుసు మల్లి వెంకట్రావు, జనసేన పార్టీ నాయకులు బోటుకు రమేష్, చీకటి వంశీ దీప్, తిరుమల శెట్టి సురేష్ బాబు, బిజెపి నాయకులు కావూరి వాసు, మెట్టు








సుబ్బయ్య కొట్టే అజయ్ సింహ, గుమ్మళ్ల కన్నా, దలవాయి బాబు ,పోకల హనుమంతరావు, తిరుమల శెట్టి రాము, నరహరి సాంబయ్య, వల్లం శెట్టి ఆంజనేయులు, 32వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి చెంగల్ శెట్టి అన్నపూర్ణమ్మ, చెంగల్ శెట్టి సుధాకర్, కొల్ల హనుమంతరావు, చెంగల్ శెట్టి అశోక్, పోకల సుధా నాగరాజు ఈదుపల్లి, బొద్దుల నాగరాజు, చిట్టెం వెంకటేశ్వర్లు నారాయణ విజయ్ మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మెగా అభిమానులు ఎన్డీఏ కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 2)

మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం మాచర్ల పరిసర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. మాచర్ల పట్టణంలోని పార్క్ సెంటర్లో జనసేన పవన్ అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలో పాల్గొని కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ లోని సేవాభావాలు ప్రజలకు ఎంతో మేలు చేయాలని తపన ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ అభిమానులకు జనసేన కార్యకర్తలకు వీర మహిళలకు కేకును పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బుస రామాంజనేయులు తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి పంగులూరు అంజయ్య పట్టణ అధ్యక్షులు కొమర దుర్గారావు షేక్ జానీ బాబు జనసేన నాయకులు మదీన్ లాల, వినోద్, రాజు, అనిల్, చైతన్య, రవి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇమ్మడి కాశీనాథ్ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 2)



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కొణిదెల పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ జన్మదినం సందర్భంగా పొదిలి పట్టణం నందు సోమవారం రాత్రి జిల్లా జనసేన లీగల్ సెల్ జాయింట్ సెక్రటరి ఇనగంటి శైలజ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇమ్మడి కాశీనాథ్ హాజరై కేక్ కట్ చేసి అందరికి అందించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శైలజ ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పొదిలి జనసేన నాయకులు, బిజెపి మహిళా నేత బెల్లంకొండ విజయలక్ష్మి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి పునర్జన్మ ప్రసాదించండి



రక్త దాతలకు అభినందన
జన సైనికులు యువతకు ఆదర్శం.
కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 2)

రక్తదానమంటే ప్రాణదానంతో సమానమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా కోవూరులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రక్తదాతలను అభినందించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత ఆశయాలతో రాజకీయాల లోనికి వచ్చిన పవన్ కళ్యాణ్ యువతకు ఆదర్శమన్నారు. 2024 ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చడంలో కీలక పాత్ర పోషించారని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ని ప్రశంసించారు. రక్తదాన శిబిరానికి పెద్ద సంఖ్యలో హాజరైన టిడిపి, జనసేన, బిజెపి నేతలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఈ మైత్రి యిలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. దేశ వ్యాప్తంగా ఏటా 4 కోట్ల యూనిట్ల రక్తం అవసరం పడుతుండగా కేవలం 40 లక్షల యూనిట్ల రక్తం మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. దీంతో ప్రతిరోజూ దేశవ్యాప్తంగా దాదాపు 10 వేల మందికి పైగా రక్తం అందక చనిపోతున్నారని నివేదికలు చెబుతున్నాయన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి రక్త దానంపై ప్రజలలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు కాబట్టి దాతల రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఉన్నవారికి పునర్జన్మ ప్రసాదిస్తుందన్నారు. జనసేన నాయకులు, కార్యకర్తలు భవిషత్తులో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాల నిర్వహించి యువతకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, దుగ్గిసెట్టి సుజయ్ బాబు, అల్తాఫ్, నక్కల శివ కృష్ణ, మున్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

---

# డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 2)

పట్టణంలోని జమ్మల మడక గ్రామంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జమ్మలమడక గ్రామంలో మెగా ఫాన్స్ మొక్కలు నాటే కార్యక్రమం మరియు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. జూలకంటి అక్కిరెడ్డి మరియు జూలకంటి గౌతమ్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు జనసైనికులు వందలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్ కె డానియల్ జోసెఫ్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 2)

కనిగిరి నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కే.డానియల్ జోసెఫ్ సోమవారం మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేసారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కమీషనర్‌ను కోరారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి సూచనలతో ప్రజా ప్రతినిధుల సహకారంతో పట్టణ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని, పట్టణాన్ని స్వచ్ఛ కనిగిరిగా తీర్చిదిద్దేందుకు ప్రజలు తమవంతు సహకరించాలని కమీషనర్ ఈ సందర్భంగా తెలిపారు. కమిషనర్‌తో పాటు మేనేజర్ ప్రసాదు, మున్సిపల్ ఏఈ కోటేశ్వరావు పాల్గొన్నారు.

# జనసేనాని పవన్ కళ్యాణ్ చల్లగా ఉండాలి

టిడిపి అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 2)

జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని పొన్నలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాంబశివరావు ఆకాంక్షించారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో జనసేన పార్టీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నూకల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను గ్రామ గ్రామాన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పై పూర్తిగా అవగాహన కలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుకి కృష్ణార్జునుల లాగా అర్జునుడిగా ఉంటూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడంలో పవన్ కళ్యాణ్ పాత్ర నభూతో నభవిష్యత్ అని ఆయన అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి అధిక నిధులు సాధించడంలో పవన్ కళ్యాణ్ పాత్ర క్రియాశీలకంగా మారిందని గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన పంచాయతీ వ్యవస్థను పవన్ కళ్యాణ్ దారిలో పెట్టడంలో కీలకపాత్ర వహించారని ఆయన అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉపాధి హామీ పథకంలో 50 రోజులు అధికంగా ఉపాధి కలిగించే విధంగా పవన్ కళ్యాణ్ చేసిన కృషి ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నూకల లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

# అట్టహాసంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు













(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 2)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పొదిలి పట్టణంలో జనసేన నాయకుడు హల్చల్ జహీర్ మిత్ర బృందం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొదిలి పట్టణం నందు హల్చల్ జహీర్ వారి మిత్ర బృందం నాగార్జున అర్జున్ యాదవ్, మదర్ వలి ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డి, మీర్జా అబీద్, సయ్యద్ సాధిక్‌లు హాజరై స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దుస్, ముస్లిం మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్, యాసిన్, నారాయణ, గౌస్, రాజు, జనసేన నాయకులు బీరల శ్రీనివాస్ రావు (రాజా), మోసిన్, మన్సూర్, ఎష్, అజీజ్, సూరి, మని, సూర్య, బెనర్జీ, నిఖిల్ మరియు కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేసారు.

# బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి వేగినాటి కోటయ్య

వైపాలెం టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు







(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 2)

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఏగినాటి కోటయ్య యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. సోమవారం యర్రగొండపాలెం పట్టణంలోని ఏగినాటి కోటయ్య 32వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వేగినాటి కోటయ్య స్వగృహంలో వారి చిత్రపటానికి ఎరిక్షన్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో ఎరిక్షన్ బాబు, కోటయ్య అభిమానులు, కూటమి నాయకులు భారీ ర్యాలీగా వేగినాటి కోటయ్య విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో వేగినాటి కోటయ్య వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ స్వర్గీయ వేగినాటి కోటయ్య మరణించి 34 ఏళ్లయినా ఆయనను ఈ ప్రాంతం తలచుకుంటుంటే ఈ ప్రాంత అభివృద్ధికి వేగినాటి కోటయ్య సేవలు గుర్తుచేసుకోవచ్చని తెలిపారు. వేగినాటి కోటయ్య ఆశయాలను కొనసాగిస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల కోటయ్య, వేగనాటి శ్రీనివాస్, కామేపల్లి వెంకటేశ్వర్లు, చేకూరి సుబ్బారావు, రెంటపల్లి సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కలసి పనిచేద్దాం ఎల్ఐసిని కాపాడుకుందాం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 2)

ఘనంగా ఎల్ఐసి 68వ వార్షికోత్సవాలు( కనిగిరిలో కలసి పనిచేద్దాం ఎల్ఐసిని కాపాడుకుందామని ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ జోనల్ కమిటీ నాయకులు సీఎం కొండయ్య అన్నారు. సోమవారం కనిగిరి ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయం నందు బ్రాంచ్ మేనేజర్ పిసిహెచ్ వి.సుబ్బయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. తొలుత సీనియర్ ఉద్యోగి ఏఏవో, పి.శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఎం సుబ్బయ్య మాట్లాడుతూ నమ్మకమే పెట్టుబడిగా పెట్టి లాభాలు గడిస్తూ, పాలసీదారులకు మెరుగైన సేవలు అందిస్తు, భారతదేశంలో పెద్ద సంస్థగా జీవిత బీమా సంస్థ ఉందన్నారు. 1956లో తొలిసారి ఐదు కోట్ల పెట్టుబడితో ప్రభుత్వ రంగంలోకి వచ్చిన ఎల్ఐసి ప్రస్తుతం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందన్నారు. అనంతరం ఏజెంట్ యూనియన్ నాయకులు సీఎం కొండయ్య మాట్లాడుతూ నేడు ఎల్ఐసి మంచి లాభాలులో ఉన్నప్పటికీ ప్రభుత్వం, విదేశీ పెట్టుబడును ఆహ్వానిస్తోందన్నారు. జిఎస్‌టి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఓఐ యూనియన్ ,ఎల్ఐసి ఉద్యోగస్తులతో కలిసి అనేకమైన పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఏజెంట్ సంక్షేమం కోసం సంస్థ పరిరక్షించేందుకు కోసం ఏఓఐ పనిచేస్తుందన్నారు. ఈ విధంగా ఉద్యోగస్తులతో కలిసి ఎల్ఐసిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఏజెంట్ మీద ఉందన్నారు. వార్షికోత్సవ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డెవెలప్‌మెంట్ అధికారులు, ఏఓఐ యూనియన్ నాయకులు కాకర్ల సత్యం, ఆర్.శ్రీనివాసరెడ్డి, పువ్వాడి తిరుపతయ్య, కె.అనూక్, ఈ బ్రహ్మారెడ్డి, పి.మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం ప్రాణదానం

### నగర మేయర్ గంగాడ సుజాత
### జడ బాల నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు
### రక్తదానం చేసిన విద్యార్థులు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 2)**

రక్తదానం ప్రాణదానమని నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా నగరంలోని కాపు కళ్యాణ మండపంలో జనసేన పార్టీ సాంస్కృతి విభాగం కోఆర్డినేటర్ జడా బాల నాగేంద్ర యాదవ్ ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ శిబిరాన్ని ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంగాడ సుజాత మాట్లాడుతూ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటారని అలాంటి ఆయన జన్మదిన వేడుకలు ఎంతో గొప్పగా జరుగుతున్నాయని అన్నారు. జనసేన పార్టీ నాయకులు జడ బాల నాగేంద్ర ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరగటం అభినందనీయమని వారు తెలిపారు. అనంతరం మొక్కలు లను జనసేన రాష్ట్ర క్రియాశీల సభ్యులు శిక్షణ కమిటీ చైర్మన్ ఎక్స్ ఎమ్మెల్యే ఈదర హరిబాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు పీవీ శివారెడ్డి నాటారు. డొక్కా సీతమ్మ పేరుతో 47వ రోజుకి డొక్కా సీతమ్మ ఉచిత అన్నదాన చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో రావూరి బుజ్జి, బేతంచెట్టి శైలజ, చెరుకూరి ఆదిలక్ష్మి, అరిగా శ్రీనివాసరావు, మహేష్ జనసేన నాయకులు చీకటి వంశీధీప్, బటుకు రమేష్, జున్ను వెంకట్, పార్స కోటయ్య, కోటు సుధాకర్‌లు ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

# మాగుంట కార్యాలయంలో పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 2)**

ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన జన్మదిన వేడుకలను ఒంగోలు నగరంలో అట్టహాసంగా నిర్వహించారు. మాగుంట అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక రామ్‌నగర్‌లోని మాగుంట కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జన్మదిన కేకును ఎంపీ మాగుంట కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెగా కుటుంబంతో మాగుంట కుటుంబానికి మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో రాజకీయ రంగంలోకి వచ్చిన పవన్ కళ్యాణ్ భవిష్యత్తు కాలంలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్ బజార్ మాజీ చైర్మన్ తాతా ప్రసాద్, కుప్ప రంగసాయి, ఆత్మకూరి బ్రమ్మయ్య,బెల్లం సత్యనారాయణ,నాదెండ్ల సుధాకర్, కండే శ్రీనివాసరావు,కార్పొరేటర్ చింతపల్లి గోపీచంద్, వీర శేఖర్, ఆళ్ళ శ్రీనివాస రెడ్డి,కుమార్,పసుపులేటి శ్రీనివాసరావు,ఆన్సర్ బాషా తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఇమ్మడి కాశీనాథ్ కు జన్మదిన శుభాకాంక్షలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టెంబర్ 2)**

మార్కాపురం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్ జన్మదినం సందర్భంగా ఆయన స్నేహితులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మార్కాపురంలోని జనసేనపార్టీ కార్యాలయంలో వారు కలిసి శాలువాతో సత్కరించి ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన స్నేహితులు తాటికొండ రామారావు, గొట్టం శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, హర్ష, సాయి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, రాచర్ల, సెప్టెంబర్2)**


ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు రాచర్ల జనసేన పార్టీ మండలాధ్యక్షుడు పుట్టా బాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం అనుముల పల్లె జంక్షన్లో డప్పులు, బాణసంచాలు పేల్చి భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గిద్దలూరు నియోజక వర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, జనసేన గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జ్ బెల్లంకొండ సాయి బాబు పాల్గొన్నారు. మొదటగా బైక్ ర్యాలీతో అతిథులుగా స్వాగతం పలికారు. అనంతరం స్వర్గీయ వంగవీటి మోహనరంగ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులర్పించారు. నిర్వహకులు ఏర్పాటు చేసిన 53 కేజీల భారీ కేకును ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కట్ చేసి పవన్ కళ్యాణ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశభక్తులైన భగత్ సింగ్ లోని ఆవేశం, చెగువేరా లోని ఆలోచనల కలగలిపిన రూపమే పవన్ కళ్యాణ్ అని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ నాయకుడు కటిక యోగానంద్, బిజెపి నాయకులు ఆకుల నాగేశ్వరుడు, జనసేన, తెలుగుదేశం,బిజెపి పార్టీలకు చెందిన నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు. సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం జరిగింది.




## మార్కాపురంలో పవన్ కళ్యాణ్, ఇమ్మడి కాశీనాథ్ జన్మదిన వేడుకలు







**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 2)**

మార్కాపురంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక గడియార స్తంభం కూడలి వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి వెళ్లి పలు పాఠశాలల్లో జనసేన నేతలు మొక్కలు నాటారు.

**రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను జనసేన ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మార్కాపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసైనికులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. పవన్ సినీ సామ్రాజ్యంలో గుర్తింపు తెచ్చుకున్నారని, రాజకీయంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని కలిసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 2)**

గిద్దలూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన వాడకట్టు రంగ సత్యనారాయణ ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని సోమవారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతికి ఎల్లవేళలా సహకారం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు దమ్మాల జనార్ధన్, వాడకట్టు రాముడు, పర్చూరు నాగేశ్వరరావు,జిలకర సత్యం,నటుకుల శ్రీనివాసులు, ఆరవీటి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి పెద్దపీట వేసిన మహనీయుడు వైఎస్సార్



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 2)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని పలు వైస్సార్ విగ్రహాలకు మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు వైసీపీ ఇంచార్జి కుందూరు నాగార్జున రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత కంభం పట్టణంలోని కందులపురం సెంటర్లో ఉన్న వైస్సార్ విగ్రహానికి, బెస్తవారిపేట పట్టణంలో ఉన్న వైస్సార్ విగ్రహానికి, గిద్దలూరు పట్టణం రాచర్ల గేట్ దగ్గర ఉన్న వైఎస్సార్ విగ్రహానికి, రాచర్ల పట్టణంలోని వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండె చప్పుడు.. అపర భగీరథుడు, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో విధానం ద్వారా గణేష్ ఉత్సవాల అనుమతులను పొందాలి

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 2)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మంటపం ఏర్పాటు చేయు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చిందని, ఇంతకు ముందు వినాయక మంటపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ మరియు పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర పత్రం తీసుకోవలసి ఉండేదని, దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసి వచ్చేది. ప్రజల వెసులుబాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించినదని జిల్లా ఎస్పీ తెలిపారు. అనుమతులు పొందే విధానం ప్రజలు 7995095800 మొబైల్ నంబర్ కు వాట్సాప్ ద్వారా "హాయ్" అని సందేశం పంపిస్తే చాలు, నిరభ్యంతర పత్రం కోసం అనుసరించవలసిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజల యొక్క మొబైల్ ఫోన్ కు వస్తుంది. ప్రజలు గనేశ్ ఉత్సవ్. నెట్ అనే వెబ్సైట్ నందు గణేష్ మంటపం ఏర్పాటు చేయదలచిన కమిటి సభ్యుల వివరాలు, మంటపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీసు స్టేషన్ పరిధి లోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, మంటపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ఠ ఏ రోజు జరుగుతుంది. నిమజ్జనం



ఎక్కడ ఏ సమయం లో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్.హెచ్.ఓకి వెళ్తుంది. ఎస్.హెచ్.ఓ ఆధ్వర్యంలో పురపాలక శాఖ, అగ్ని మాపక శాఖ, విద్యుత్ శాఖల యొక్క సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి మంటపం ఏర్పాటు చేయు ప్రదేశమును సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సానుకూలంగా ఉంటే క్యూఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రం జారీ చేస్తారు. అనంతరం ఎస్.హెచ్.ఓ వాటిని పరిశీలించి వెంటనే నిరభ్యంతర పత్రమును జారీ చేస్తారు. ఈ నిరభ్యంతర పత్రాన్ని ప్రింట్ తీసి గణేష్ మంటపంలో ఉంచవలెను. పోలీసువారు సందర్శన సమయములో క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి తనిఖీ చేస్తారు. వినాయక మండపాలు నిర్వహించే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకొని వేడుకల యందు ఎటువంటి శాంతి భద్రతల, మతపర సంఘర్షణకు మరియు ఇతర సమస్యలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ప్రకాశం పోలీసు వారు విజ్ఞప్తి చేశారు.

# పేదలకు అన్నదాన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, గూడూరు, సెప్టెంబర్ 2)
స్వచ్ఛఆంధ్ర సంస్థ మాజీ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ జన్మదినం సందర్భంగా గూడూరు పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం గూడూరు పట్టణంలోని గమళ్ళపాళెంలో మై ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న నిరాశ్రయుల కేంద్రంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర సం స్థ మాజీ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ జన్మదినం సందర్భంగా ఈ సేవా కార్యక్రమలు నిర్వహించామని అభిమానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షంషీరా, కబీర్, ఇమ్రాన్, అఫ్జల్, అర్షద్, శోహెల్, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకల్లో గునుకుల కిషోర్







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 2)
డిప్యూటీ సీఎం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా 25వ డివిజన్లో అజీజ్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జనసేన నాయకులు గునుకుల కిషోర్ పాల్గొన్నారు. అనంతరం కేక్ కటింగ్ వేడుకల్లో యువతతో కలిసి గునుకుల కిషోర్ పాల్గొన్నారు. అదేవిధంగా శ్రామిక నగర్ 30వ డివిజన్లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా జనసేన నాయకులు శ్రీను,వీర మహిళ ఇందిర ఆధ్వర్యంలో జరిగిన డొక్కా సీతమ్మ ఆహార శిబిరంలో గునుకుల కిషోర్ పాల్గొని అన్నదానం నిర్వహించారు.

# ఆహార ప్యాకెట్లు సరఫరా చేసిన మధువన్ గ్రూప్ ఆఫ్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 2)
విజయవాడ నగరాన్ని అతలాకుతలం చేసిన తుఫాను కారణంగా నిరాశ్రయులైన ఎంతోమందికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిజిపి ద్వారకా తిరుమలరావు ఆదేశాలతో మధువన్ గ్రూప్ ఆఫ్ హొటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు ఆదివారం 10 వేల భోజన ప్యాకెట్లు, సోమవారం 20వేల భోజన ప్యాకెట్లు ఉచితంగా సరఫరా చేశారు. ఈ సందర్భంగా కాకర్ల మాట్లాడుతూ ఇటువంటి విపత్తులు తలెత్తినప్పుడు మానవతా దృక్పథంతో మానవాళికి అండగా నిలవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, డిజిపి ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీ అధికారులు, వర్కర్స్ కాకొల్లు నాగేశ్వరరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, దుగ్గినేని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సహాయ చర్యలలో పాల్గొన్న మంత్రి ఆనం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 2)
భారీ వర్షాలకు ప్రభావిత ప్రాంతమైన విజయవాడలో అజిత్ సింగ్ నగర్లో సహాయక చర్యల్లో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. వర్షాలకు జలమయమైన అజిత్ సింగ్ నగర్ లో పర్యటించి ప్రజలను పరామర్శించారు. అనంతరం ఆహార పొట్లాలను మంత్రి పంపిణీ చేశారు. ఆయనతో పాటు రాష్ట్ర హొం మంత్రి వంగలపూడి అనిత కూడా సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బాధితులందరినీ ప్రభుత్వం తరపున సిఎం చంద్రబాబు నాయుడు తప్పకుండా ఆదుకుంటారని, ఎవరూ అధైర్యపడద్దని, బాధితులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి భరోసా ఇచ్చారు.





# 30వ స్థానంలో మహర్ యొక్క లూసీ కురియన్



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, సెప్టెంబర్ 2)
పిల్లలు, మహిళల కోసం పనిచేసే మహర్ సంస్థ వ్యవస్థాపకురాలు, సామాజిక కార్యకర్త అయిన లూసీ కురియన్ ప్రపంచంలోని అత్యంత స్ఫూర్తిదాయకమైన 100 మంది వ్యక్తుల జాబితాలో చేర్చబడ్డారు. ఇప్పుడు ఆమె అత్యంత ఉత్తేజకరమైన వ్యక్తుల జాబితాలో 30వ స్థానంలో ఉన్నారు. ప్రపంచం లూసీ కురియన్ను దీదీ అని పిలుస్తారు. వధు బుద్రుక్లోని మహర్ సంస్థ వ్యవస్థాపకురాలు, మహర్ సంస్థ అంతర్జాతీయ, జాతీయ, దేశం, రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు 325 కంటే ఎక్కువ అవార్డులను అందుకుంది మరియు ప్రపంచ వ్యోమగాములు, శాస్త్రవేత్తలు, రచయితలు, స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల జాబితాలో కవులు, నాయకులు, డిజైనర్లు, చరిత్రకారులు, ఇందులో మహిళలు, తత్వవేత్తలు, బాలల హక్కుల కోసం పనిచేస్తున్న సామాజిక కార్యకర్తలు ఉన్నారు. ఇటీవల గాంధేయ ఉద్యమకారుడు నిపున్ షా, అంతర్జాతీయంగా మిచెల్ ఒబామా, ఆర్నాల్డ్ స్క్వార్జెనెగర్, అమెరికా అధ్యక్షుడు జో బిడెన్, ఓర్ఫ్ విన్ఫ్రే, మలాలా యూసఫ్జాయ్ వంటివారు ఈ జాబితాలో చేరారు. (లూసీ కురియన్)) సంస్థ వ్యవస్థాపకుడు దీదీ ప్రస్తుత జాబితాలో 30వ స్థానంలో ఉన్నారు. లూసీ కురియన్ కమ్యూనిటీ యొక్క భావం, సమాజంలోని పేదలకు మద్దతు ఇవ్వడం ద్వారా జీవితాన్ని పునరుద్ధరించడం. ప్రపంచంలోని అత్యంత స్ఫూర్తిదాయకమైన 100 మంది వ్యక్తుల జాబితాలో లూసీ కురియన్ను చేర్చినందుకు మహర్ సంస్థలోని అనాథలు, సిబ్బంది , మహిళలు అందరూ ఆమెను అభినందించారు.

# రాచర్లలో రక్తదాన శిబిరం



(షణ్ముఖ వెలుగు, రాచర్ల, సెప్టెంబర్ 2)
రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రాచర్ల మండలంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాచర్ల స్పందన స్కూల్ ఆవరణంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబులు పాల్గొని కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన యువతను అభినందిస్తూ వారికీ ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం అనుమలపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన 53 కేజీల కేక్ను కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన బత్తలవల్లం దళిత గ్రామస్తులు



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, సెప్టెంబర్ 2)
తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం మండలం,బత్తలవల్లం గ్రామం దళిత ప్రజలు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మా భూమి మాకు ఇప్పించండి అంటూ నినాదాలతో సమస్య గురించి గ్రామస్తులు కలెక్టర్ కి వివరించారు. మా గ్రామంలో సుమారు 500 దళిత కుటుంబాలు జీవిస్తున్నాయి. మాకు స్థిర చరాస్థులు లేవు. కూలి నాలి చేసుకుని జీవనం సాగిస్తున్నాము. 1960 సంత్సరము నుంచి ఓవలగుంట చేలు మా కుటుంబాలు అక్కడే ఉంటూ వ్యవసాయ పనులు చేసుకునే వారిమి 2009లో అటవీ శాఖ వారు ఇది వారి స్థలం అని మొక్కలు నాటారు అప్పుడు మా పెద్దలు మేము ఆ మొక్కలు తీసేసి రాగి,జొన్న,సజ్జలు, అరులు సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నాము. 2008లో కల్కి గ్రామీణ అభివృద్ధి సంస్థవారు మాకు సంబంధించిన భూములను, ఆలయ ప్రారంభము కొరకు,వచ్చే భక్తుల సౌకర్యం కొరకు గ్రామ ప్రజలు, పెద్దల సమక్షములో అద్దెకు తీసుకున్నారు.ఆ భూములు వారు ప్రస్తుతం మా గ్రామం ఆనుకోని ఉన్న మేత బీడు సర్వే నెంబర్ 7లో 147 ఎకరాలు,6,8,9, లో సుమారు 300ఎకరాలు అటవీ అధికారులు ఈ భూమిని ఆక్రమించి సంస్థలకు కట్టబెట్టడానికి ఒక పథకం ప్రకారం చేస్తున్నారని మా అనుమానం .ఈ విషయం పై తమరు తగిన చర్యలు తీసుకొని మాభూములు మాకు ఇప్పించగలరని కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ త్వరలోనే అటవీశాఖ, రెవెన్యూ శాఖలతో కలిసి ఉమ్మడి సర్వే నిర్వహించి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.